




నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

వైఎస్ఆర్ కడప

బుధవారం 19 నవంబర్ 2025

పేజీలు - 08


# అన్నదాత సుఖీభవ!

## నేడు పెండ్లిమర్రిలో నిధులు విడుదల చేయనున్న సీఎం బాబు



- కడప జిల్లాలో పర్యటిస్తున్న సీఎం చంద్రబాబునాయుడు
- పెండ్లిమర్రిలో పీఎంకిసాన్- అన్నదాత సుఖీభవ పథకం నిధులు విడుదల
- మనగ్రోమోర్ కేంద్రం, రైతుల పంట పొలాలు పరిశీలన
- రైతులతో నేరుగా ముఖాముఖి..
- వ్యవసాయ ఇబ్బందులు.. ప్రభుత్వ ప్రోత్సాహంపై ఆరా
- వెల్లటూరులో టీడీపీ క్యాడర్‌తోనూ మమేకం
- ఏర్పాట్లు పర్యవేక్షించిన ఎమ్మెల్యే పుత్తా చైతన్య, కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి, సీఎంఓ భద్రతాధికారి కృష్ణారావు

46.86 లక్షల మందికి..
ఒక్కో రైతు ఖాతాకు
రూ.7వేలు
రూ.3,135 కోట్ల మేర
నిధుల జమ



కడప బ్యూరో - మేజర్‌న్యూస్

రాష్ట్ర రైతాంగానికి శుభవార్త. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నేడు పీఎం కిసాన్ - అన్నదాత సుఖీభవ పథకం కింద రైతులకు రెండవ విడత నిధుల విడుదల చేయనున్నారు. బుధవారం జిల్లాలో పర్యటిస్తున్న సీఎం కమలాపురం నియోజక వర్గం పెండ్లిమర్రి మండలంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో పాల్గొంటారు.

2 పేజీలో

### ముఖ్యమంత్రి పర్యటనకు పటిష్టమైన

# బందోబస్త్ ఏర్పాటు

## జిల్లా ఎస్పీ నచికేత్ విశ్వనాథ్



**కడప క్రైమ్, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈనెల 19వ తేదీన పెండ్లిమర్రి మండలంలోని చిన్నదాసరి పల్లి, వెల్లటూరు పర్యటన నేపథ్యంలో జిల్లా ఎస్పీ నచికేత్ విశ్వనాథ్ ముఖ్యమంత్రి పర్యటించే ప్రాంతాలలో చేపట్టాల్సిన బందోబస్తు ఏర్పాట్లపై పగడాలపల్లి లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బ్రీఫింగ్ నిర్వహించి పోలీస్ అధికారులకు దిశానిర్దేశం చేశారు. కార్యక్రమం ప్రారంభం నుండి ముగిసే వరకు ప్రతి అధికారి, సిబ్బంది అప్రమత్తంగా ..మిగతా 2పేజీలో

### శివారు ప్రాంతాల్లో

# కంపు కంపు

## మురుగునీటి పారుదల వ్యవస్థ అధ్వానం

## పట్టించుకోని అధికారులు



వార్త 5వ పేజీలో

### వార్డు సచివాలయాల పనితీరుపై

# ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి ఆరా

వార్త 5వ పేజీలో

### సీఎం జిల్లా పర్యటనను..

# విజయవంతం చేయండి



**కడప ప్రతినిధి, మేజర్‌న్యూస్ :** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జిల్లా పర్యటనను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అధికారులను ఆదేశించారు. జిల్లా సచివాలయంలోని సమావేశపు మందిరంలో.. రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లా పర్యటనకు సంబంధించి ముందస్తు ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి, జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్,జిల్లా జాయింట్ కలెక్టర్ అదితి సింగ్,అడిషనల్ ఎస్పీ ప్రకాష్ బాబు,డిఆర్వో విశ్వేశ్వర నాయుడుతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు నవంబర్ 19 న పిఎం కిసాన్ పథకం- అన్నదాత సుఖీభవ రెండవ విడత లో భాగంగా రైతుల ఖాతాలలో నగదు జమ చేయనున్నాయి.. ఈ కార్యక్రమం నకు

### హామీలు అమలు చేయడంలో

# కూటమి ప్రభుత్వం విఫలం

## ప్రజా దర్బార్లో ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి



**పులివెందుల మేజర్‌న్యూస్:** పులివెందులలోని భాకరాపురంలోని కడప ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి నివాసంలో మంగళవారం ప్రజా దర్బార్ నిర్వహించారు ఎంపీ అవినాష్ రెడ్డి మాట్లాడుతూ హామీలు అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందని ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి అన్నారు. ..మిగతా 2పేజీలో

### క్రీడల వల్ల శారీరక

# ఆరోగ్యం

## మునిసిపల్ కమిషనర్ నరసింహారెడ్డి



8లో

# సీఎం జిల్లా పర్యటనను విజయవంతం చేయండి

(మొదటి పేజీ తరువాయి)



సంబంధించి రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు వై ఎస్ ఆర్ కడప జిల్లా కమలాపురం నియోజకవర్గం పెండ్లిమర్రి మండలంలో పాల్గొన నున్నారని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి పాల్గొనే అన్ని కార్యక్రమాలకు అన్ని రకాల భద్రతా ఏర్పాట్లు పాటించేలా సంబంధితాధికారులు చర్యలుచేపట్టాలన్నారు. సీఎం పర్యటనను విజయవంతం చేయడానికి జిల్లా అధికారులకు కేటాయించిన విధులను సమర్థవంతంగా నిర్వర్తించాలనన్నారు. ఎలాంటి లోటుపాట్లు లేకుండా ప్రణాళికా బద్ధంగా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. పర్యటన విధులు కేటాయించిన అధికారులందరూ.. ప్రోటోకాల్ నిబంధనలను తూచా తప్పక పాటించాలన్నారు .

ముఖ్యమంత్రి పాల్గొనే ప్రాంతాలల్లో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. భద్రతా,పార్కింగ్ అంశాలలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా ముందస్తుగా పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని పోలీసు అధికారులను ఆదేశించారు.ప్రధానంగా విద్యుత్, రహదారులు, ట్రాఫిక్ నియంత్రణ, పారిశుధ్యం, ఏర్పాట్లతో పాటు పోలీసు,ఫైర్,ఎమర్జెన్సీ మెడికల్ సర్వీసెస్ ను కూడా అందుబాటు లో ఉంచేలా చర్యలు చేపట్టాలన్నారు.హెలిప్యాడ్, రచ్చబండ వద్ద ఇంటర్నెట్ సదుపాయం ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

# నేడు అన్నదాత సుఖీభవ..!

**కడప బ్యూరో - మేజర్‌న్యూస్ :** రాష్ట్ర రైతాంగానికి శుభవార్త. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నేడు పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ పథకం కింద రైతులకు రెండవ విడత నిధుల విడుదల చేయనున్నారు. బుధవారం జిల్లాలో పర్యటిస్తున్న సీఎం కమలాపురం నియోజక వర్గం పెండ్లిమర్రి మండలంలో జరిగే ప్రత్యేక కార్యక్రమంలో పాల్గొంటారు. కేంద్ర ప్రభుత్వం పీఎం-కిసాన్ నిధులు రూ.2వేలతో పాటు రాష్ట్ర ప్రభుత్వ వాట అన్నదాత సుఖీభవ నిధులు రూ.5వేలు కలిపి ఒక్కో రైతు ఖాతాలో నేడు రూ.7వేల వంతున రూ.3,135 కోట్ల మేర జమకానున్నాయి. రాష్ట్రంలోని 46.86 లక్షల మంది రైతులకు ఈమేరకు ప్రయోజనం కలగనుంది. సీఎం కడప జిల్లాలో నిధుల విడుదల కార్యక్రమాన్ని రాష్ట్రంలోని 10వేలకుపైగా రైతు సేవా కేంద్రాల్లో ప్రత్యక్షప్రసారాన్ని ఏర్పాటు చేసినట్లు తెలుస్తోంది. పెండ్లిమర్రిలో జరిగే రచ్చబండ కార్యక్రమంలో పాల్గొని రైతులతో ముఖాముఖి నిర్వహిస్తారు. రైతుల వ్యవసాయ సాగు ఇబ్బందులు.. ప్రభుత్వ ప్రోత్సాహకాలపై ఆరా తీయనున్నారు. సీఎం రాక సందర్భంగా అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. స్థానిక ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్యరెడ్డి, జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి, సీఎంఓ భద్రతాధికారి కృష్ణారావు, జిల్లా ఎస్పీ షెల్కే నచికేత విశ్వనాథ్ దగ్గరుండి సీఎం పర్యటన ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు.

**సీఎం బాబు పర్యటన ఇలా..**

సీఎం చంద్రబాబు బుధవారం మధ్యాహ్నం 12.50 గంటలకు శ్రీసత్యసాయి జిల్లా పుట్టపర్తి పర్యటన ముగించుకుని 1.15 గంటలకు జిల్లాలోని పెండ్లిమర్రి మండలం వెల్లటూరు జడ్పీ హైస్కూల్‌కు ప్రత్యేక హెలికాప్టర్‌లో చేరుకుంటారు. అక్కడ నేతలు, అధికారుల సాధర స్వాగతం స్వీకరించి 1.25 గంటలకు బైరోడ్డు మార్గానా బయలుదేరి 1.30 గంటలకు వెల్లటూరులోని మనగ్రోమోర్ కేంద్రానికి చేరుకుంటారు. రైతులకు సరఫరా అవుతున్న ఫెర్టిలైజర్సు, విత్తనాలు వంటివి పరిశీలించి రైతులతో ముఖాముఖి మాట్లాడతారు. అనంతరం అక్కడి నుంచి బయలుదేరి 1.40 గంటలకు పెండ్లిమర్రిలో ఏర్పాటు చేసిన ప్రజావేదిక వద్దకు చేరుకుంటారు. పీఎం-కిసాన్, అన్నదాత సుఖీభవ పథకం కింద రైతులకు నిధుల విడుదల కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో పాల్గొంటారు. సాయంత్రం




4.15 గంటలకు అక్కడి నుంచి బయలుదేరి చిన్నదాసరిపల్లి చేరుకుని వ్యవసాయ క్షేత్రాలను పరిశీలిస్తారు. రైతులతో, వారి కుటుంబ సభ్యులతో ప్రత్యేకంగా సమావేశమై వ్యవసాయ సాగు ఇబ్బందులు, ప్రభుత్వం నుంచి అందుతున్న ప్రోత్సాహకం వంటివి నేరుగా తెలుసుకుంటారు. అక్కడ నుంచి 5.05 గంటలకు బయలుదేరి 5.15కు వెల్లటూరులో ఏర్పాటు చేసిన టీడీపీ క్యాడర్ మీటింగ్‌కు సీఎం చంద్రబాబు హాజరవుతారు. 6.15 గంటలక క్యాడర్ మీటింగ్ పూర్తి చేసుకుని బైరోడ్డు మార్గానా 6.40 గంటలకు కడప విమానాశ్రయానికి చేరుకుంటారు. 6.50 గంటలకు కడప నుంచి ప్రత్యేక విమానంలో బయలుదేరి రాత్రి 8.30 గంటలకు విజయవాడ చేరుకునేలా అధికారులు షెడ్యూలు సిద్ధం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పర్యటనకు సంబంధించి బందోబస్తును జిల్లా ఎస్పీ నచికేతన్ విశ్వనాథ్ పర్యవేక్షిస్తున్నారు. ఇప్పటికే పెద్ద ఎత్తున పోలీసులు పెండ్లిమర్రికి చేరుకున్నారు. కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్యరెడ్డి, కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి, సీఎంఓ భద్రతాధికారి కృష్ణారావులు సైతం నేరుగా సీఎం కార్యక్రమాల ఏర్పాట్లను దగ్గరుండి పరిశీలిస్తున్నారు. వెల్లటూరులోని హెలిపాడ్‌ను, కార్యకర్తల సమావేశం జరుగు స్థలమును, రచ్చబండ కార్యక్రమం జరిగే ప్రదేశాలను పరిశీలించారు.

## హామీలు అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం విఫలం

(మొదటి పేజీ తరువాయి)

పులివెందుల ప్రాంతంలోని ప్రజలు ఆయనను కలిసి సమస్యలు పరిశీలించాలని రైతులందరూ ఆయనను కలిశారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 18 నెలలు పూర్తి అవుతున్న హామీలు అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తుందన్నారు. కూటమి ప్రభుత్వంలో అరాచకాలు అన్యాయాలు ఎక్కువ అయ్యాయన్నారు. ఎక్కడ చూసినా రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తుందన్నారు ఎన్నికలప్పుడు ప్రజలకు అమలుకాని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత హామీలను అమలు చేయకుండా నిర్లక్ష్యంగా కూటమి సర్కారు ప్రవర్తిస్తున్నది అన్నారు పేద మధ్యతరగతి ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించేయడానికి అప్పటి వైఎస్ఆర్సిపి ప్రభుత్వం లో వైఎస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర వ్యాప్తంగా 17 మెడికల్ కళాశాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మెడికల్ కళాశాలలో ప్రైవేట్ చేయడం చాలా బాధాకరమన్నారు. వైఎస్ జగన్మోహన్ రెడ్డికి ఎక్కడ మంచి పేరు వస్తుందని దురుద్దేశంతో కూటమి ప్రభుత్వం మెడికల్ కళాశాలలో ప్రైవేట్ బలం చేసిందన్నారు. వైఎస్ఆర్సిపి నాయకులను కార్యకర్తలను నోటీస్ ఇవ్వకుండా అన్యాయంగా అరెస్టులు చేస్తున్నారన్నారు. అనంతరం లింగాల మండలం పార్నపల్లి గ్రామంలోని వైఎస్ఆర్ సిపి నాయకులు కార్యకర్తలు అడిగి పలు సమస్యలపై చర్చించారు ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# ముఖ్యమంత్రి పర్యటనకు పటిష్టమైన బందోబస్త్ ఏర్పాటు

(మొదటి పేజీ తరువాయి)

వ్యవహరించి తమ విధులు బాధ్యతాయుతంగా నిర్వర్తించాలంటూ ఎస్పీ వారికి సూచించారు. వెల్లటూరు లోని హెలిప్యాడ్, ముఖ్యమంత్రి కాన్వాయ్ మార్గం, ప్రజా వేదిక ప్రాంతాల పరిసరాలు, అలాగే రూట్ బందోబస్త్ విధులు నిర్వహించే సిబ్బంది కాన్వాయ్ వచ్చే సమయంలో అత్యంత అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. విధులు నిర్వహించే సిబ్బంది సమయ స్ఫూర్తితో, క్రమశిక్షణతో వ్యవహరించాలన్నారు. కార్యక్రమానికి వచ్చే వాహనాలు కేటాయించిన స్థలాల్లోనే పార్కింగ్ చేసుకోవాలని సూచించారు. అనంతరం హెలిప్యాడ్ నుండి ముఖ్యమంత్రి పాల్గొనే కార్యక్రమ ప్రాంతం వరకు కాన్వాయ్ రిహార్సల్స్ ను నిర్వహించి జిల్లా ఎస్పీ పరిశీలించారు. ముఖ్యమంత్రి కార్యక్రమం పూర్తయ్యేంతవరకు అప్రమత్తంగా ఉంటూ బందోబస్తు నిర్వహిస్తూ పర్యటనను విజయవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు జిల్లా ఎస్పీ ఆదేశాలు జారీ చేశారు. కార్యక్రమంలో అదనపు ఎస్.పి (పరిపాలన) కె.ప్రకాష్ బాబు , అదనపు ఎస్.పి (ఏ.ఆర్) బి.రమణయ్య , సి.ఎం సెక్యూరిటీ అధికారి ఎస్.ఎస్.ఎస్.వి కృష్ణారావు, స్పెషల్ బ్రాంచ్ డి.ఎస్.పి ఎన్.సుధాకర్ , జిల్లాలోని, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## విద్యార్థులకు వ్యాసరచన పోటీలు



ఖాజీపేట, మేజర్ న్యూస్: ఖాజీపేట శాఖా గ్రంథాలయంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా మంగళవారం స్థానిక బాలికల పాఠశాల విద్యార్థినులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ పోటీలకు దాదాపు 50 మంది విద్యార్థినులు హాజరయ్యారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కె. సుజాతమ్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రంథాలయ అధికారి కె. హరికృష్ణ మాట్లాడుతూ వారోత్సవాల ముగింపు రోజున విజేతలకు బహుమతులు ప్రదానం చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బీడీసీ నిర్వాహకుడు వి. శివశంకర్ పాల్గొన్నారు.

## కోటి సంతకాల పుస్తకాలు సేకరణ



**అట్లూరు, మేజర్‌న్యూస్:** మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైసిపి పార్టీ చేపట్టిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమం అట్లూరు మండలంలో పూర్తవడంతో మండలంలోని 12 గ్రామపంచాయతీలకు సంబంధించిన కోటి సంతకాల సేకరణ పుస్తకాలను మంగళవారం అట్లూరు వైసిపి మండల అధ్యక్షుడు ముడమాల ప్రభాకర్ రెడ్డి బద్వేల్ లోని వైసీపీ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే డాక్టర్ సుధాకు అందజేశారు ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి జిల్లా కార్యదర్శి పొన్నవోలు బ్రహ్మానందరెడ్డి తదితర వైసిపి నాయకులు పాల్గొన్నారు

## నేడు అర్జున్ హాస్పిటల్లో ఉచిత ఊపిరితిత్తుల పరీక్ష



**కడప టౌన్, మేజర్‌న్యూస్:** కడప నగరంలోని కోపరేటివ్ కాలనీలో ఉన్న అర్జున్ హాస్పిటల్లో ఈ నెల 19న ఉచిత ఊపిరితిత్తుల పరీక్ష (పి.ఎఫ్.టి) నిర్వహిస్తున్నట్లు హాస్పిటల్ ఛైర్మెన్,ప్రముఖ ప్రముఖ జనరల్ మెడిసిన్ వైద్యులు డాక్టర్ అవ్వారు అర్జున్ తెలిపారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ బుధవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ప్రపంచ సిఓపిడి దినోత్సవం సందర్భంగా ఉచిత పల్మనరీ ఫంక్షన్ టెస్ట్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దగ్గు, శ్వాస సరిగా అందకపోవడం, అలర్జీ, గురక, ఆస్తమా, ఛాతి బిగుతుగా ఉండడం,ఆయాసం తదితరాలతో బాధపడేవారు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అర్జున్ ఆసుపత్రిలో అత్యాధునిక వసతి సౌకర్యాలు ఆధునిక వైద్య పరికరాలు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. జనరల్ మెడిసిన్,జనరల్ సర్జరీ,గైనకాలజీ, కాస్మెటిక్ గైనకాలజీ, ఆర్థోపెడిక్స్, క్రిటికల్ కేర్,డెర్మటాలజీ వైద్య విభాగాలు అందుబాటులో ఉన్నాయని వివరించారు. ఉమ్మడి కడప జిల్లా వాసులు సుదూర ప్రాంతాలకు వెళ్లకుండా నాణ్యమైన, మెరుగైన వైద్య సేవలను అర్జునుని ఆసుపత్రిలో అందిస్తున్నామని తెలిపారు. ఉచిత పిఎఫ్టీ పరీక్ష కొరకు సెల్ 6305800108 నెంబర్‌ను సంప్రదించాలన్నారు.

## బాల్య వివాహాల నివారణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

మహిళలు, పిల్లలపై జరిగే నేరాలపై అవగాహన

- ట్రైనింగ్ ఎస్.ఐ. జగదీశ్వరరెడ్డి - ఏఎస్ఐ సుబ్బయ్య



**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** బాల్య వివాహాల నివారణకు ప్రతి ఒక్కరు కృషిచేయాలని, మహిళలు, పిల్లలు ప్రస్తుతం జరిగే నేరాలపై అవగాహన తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందనిదువ్వూరు ట్రైనింగ్ ఎస్.ఐ. జగదీశ్వరరెడ్డి, ఏఎస్ఐ సుబ్బయ్య లు పేర్కొన్నారు. మంగళవారం దువ్వూరు కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం నందు విద్యార్థుల కోసం, పిల్లలు, మహిళల పైన జరిగే నేరాలపై, వాటి నివారణ చర్యలపైన అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జగదీశ్వరరెడ్డి, సుబ్బయ్యలు మాట్లాడుతూ బాల్యవివాహాల ప్రమాదాలు,వాటి నివారణ అలాగే చైల్డ్ హెల్ప్‌లైన్ 1098 వినియోగం పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. పిల్లల రక్షణ చట్టపరమైన నిబంధనలు,పోక్సో చట్టం,ప్రభుత్వ పథకాల పై వివరించారు. మహిళా సాధికారత ప్రాధాన్యత పైవివరించారు. తల్లిదండ్రులు పిల్లలు స్కూల్ నుండి వచ్చిన తరువాత వారి విషయాలను తెలుసుకోవాలని సూచించారు. బాల్యవివాహాలు చట్టవిరుద్ధమని గుర్తు చేస్తూ ఇలాంటి సంఘటనలు గమనించిన వెంటనే కింద్ర తెలిపిన హెల్ప్‌లైన్ నంబర్లకు సమాచారమివ్వాలని హెల్ప్‌లైన్ నంబర్లు చైల్డ్ హెల్ప్‌లైన్ 1098,వనిత హెల్ప్‌లైన్ 181,పోలీస్ హెల్ప్‌లైన్ 100టోల్ ఫ్రీ నెంబర్లు, శక్తి యాప్, సైబర్ నేరగాల గురించి విద్యార్థులకు సూచనలు అందజేశారు. కార్యక్రమంలో కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం ప్రత్యేక అధికారి మల్లేశ్వరి, పాఠశాల సిబ్బంది పోలీస్ సిబ్బంది విద్యార్థినిలు పాల్గొన్నారు.

## బాలికల పాఠశాలలో చిత్రలేఖనం పోటీలు



**చెన్నూరు, మేజర్‌న్యూస్:** 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా చెన్నూరు శాఖా గ్రంథాలయ ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో డ్రాయింగ్ మాస్టర్ రామకృష్ణ పర్యవేక్షణలో చిత్రలేఖనం పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రంథాలయ అధికారి ఎస్. నాగాంజలి,స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వాహకురాలు అరుణ పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు. ఈ పోటీల్లో మొత్తం 40 మంది విద్యార్థులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

## దప్పిలమ్మ గుడి, శివాలయాన్ని సందర్శించిన మాజీ ప్రభుత్వసలహాదారులు



**పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్:** పోరుమామిళ్ల మండలం బి కోడూరు మండలం మధ్యలో వెలిసియున్న అతి పురాతన దేవాలయం దప్పిలమ్మ గుడిని, శివాలయాన్ని మంగళవారం మాజీ ప్రభుత్వ సలహాదారులు దంపతులు పోతిరెడ్డి నాగార్జున రెడ్డి, సురేఖ దంపతులు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా నాగార్జున రెడ్డి, మాట్లాడుతూ దాదాపు వెయ్యి సంవత్సరాల క్రితం నిర్మించబడిన అతి పురాతన దేవాలయం దప్పిలమ్మ గుడి అని, ఇక్కడ మునులు తపస్సు చేశారని, ఈ ప్రదేశం మహిమ గలిగిన ప్రదేశమని, కొండ పై భాగం కోనేరు నుండి ఎప్పటికీ నీరు వస్తూ ఉండడం, ఎంత కరువు వచ్చినా ఇక్కడ నీరు ఉండడం ఈ స్థలం యొక్క ప్రత్యేకత అని కొనియాడారు. ఇక్కడ శివాలయం, దప్పిలమ్మ గుడి ఉండటం వలన రాష్ట్ర నలుమూలల నుండి వేలాది మంది భక్తులు ప్రతి సంవత్సరం కార్తీకమాసంలో ఇక్కడికి వచ్చి దర్శించుకోవడం జరుగుతుందన్నారు. ఈ గుడిని నూతనంగా నిర్మించాలని బి.కోడూరు మాజీ జెడ్పిటిసి రామకృష్ణారెడ్డి ప్రయత్నం చేస్తున్నారని అందుకు దాతలు ముందుకు వచ్చి ఈ ఆలయ అభివృద్ధికి తోడ్పడాలని ఇంతవరకు ఈ ఆలయ అభివృద్ధికి రామకృష్ణ రెడ్డి శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో అధ్యక్షులు వెంగళ రెడ్డి, సర్పంచ్ వీరభద్రుడు, ఎంపీటీసీ కృష్ణారెడ్డి లను దేవస్థానం కమిటీ వారు సన్మానించారు.

## నల్లగొండవారిపల్లెలో అంబుల పూజ

వైయస్ అవినాష్ రెడ్డిని సన్మానించిన అయ్యప్ప స్వాములు



**పులివెందుల, మేజర్‌న్యూస్:** పులివెందుల మండల పరిధిలోని నల్లగొండ వారి పల్లె గ్రామంలో మంగళవారం అయ్యప్ప స్వామి అంబులపూజ కార్యక్రమాన్ని ఎంతో వైభవంగా నిర్వహించారు. గ్రామంలోని సాయిబాబా ఆలయంలో అయ్యప్ప స్వామి అంబులం పూజ మహోత్సవాన్ని గ్రామంలోని అయ్యప్ప స్వాములు అందరూ కలిసి అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉదయం నుంచి అయ్యప్ప స్వామి గణపతి సుబ్రహ్మణ్య స్వామి చిత్రపటాలను అరటి పిలకలతో అంబులం ఏర్పాటు చేశారు. గ్రామస్తుల అందరూ కలిసి స్వామియే శరణమయ్యప్ప ఆపద్బాంధవ శరణమయ్యప్ప అనాథ రక్షకనే శరణమయ్యప్ప అంటూ గ్రామములో అయ్యప్ప శరణాలతో గ్రామములో అయ్యప్ప శరణాలతో మారుమోగింది. అయ్యప్ప స్వామి అంబులం పూజ కార్యక్రమాన్ని గ్రామస్తులు అందరూ కలిసి అంగరంగ వైభవంగా నిర్వహించారు అనంతరం అయ్యప్ప స్వామి ఉత్సవ విగ్రహాన్ని గ్రామంలో గ్రామోత్సవం నిర్వహించారు. గురుస్వామి వెంకటరమణ రెడ్డి గురుస్వామి వెంకట రామిరెడ్డి ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామికి అభిషేకాలు అర్చనలు పూజలు నిర్వహించారు గ్రామ ప్రజల ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామికి అభిషేకాలు అర్చనలు పూజలు నిర్వహించారు. అలాగే కడప ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డిని సన్మానించిన అయ్యప్ప స్వాములు. మండల పరిధిలో నల్లగొండ వారిపల్లి గ్రామంలో మంగళవారం అయ్యప్ప స్వామి అంబులం పూజ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కడప ఎంపీ వై ఎస్ అవినాష్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన అయ్యప్ప స్వాములు గ్రామస్తులు ఎంపీని శాలువాతో సన్మానించారు. అలాగే లింగాల మండలం అంబకపల్లి గ్రామానికి చెందిన బండి శ్రీనివాస్ రెడ్డి తెలంగాణ జిల్లాలోని గద్వాల నుంచి శబరిమలైకి పాదయాత్ర ప్రారంభించిన సందర్భంగా ఆయనను నల్లగొండ వారి పల్లి గ్రామంలో పూలమాలవేసి శాలువా కప్పి ఘనంగా ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి సన్మానించారు. కార్యక్రమంలో వైఎస్ ఆర్సిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రైతుల సమస్యలు తీర్చటానికి పొలం పిలుస్తుంది కార్యక్రమం

వ్యవసాయ అధికారి విజయ్‌కుమార్



**కలసపాడు, మేజర్‌న్యూస్:** కలసపాడు మండలం రాజుపాళ్లెం గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమంలో కలసపాడు వ్యవసాయ అధికారి విజయ్ కుమార్ మాట్లాడుతూ రైతుల సమస్యలు తీర్చడానికే పొలం పిలుస్తుంది కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమాల ద్వారా వరి పొలాల సస్యరక్షణపై రైతులకు అవగాహన కల్పించడం, రసాయన ఎరువులు తగ్గించి సేంద్రియ ఎరువులు వాడటం, లాభసాటి వ్యవసాయంపై రైతులకు అవగాహన కల్పించడం, తదితర అంశాలను వివరించడం జరిగింది. అలాగే కోత దశకు వచ్చిన వరి పొలాలు 80 శాతం గింజలు గట్టిపడిన తరువాత నీటిని నిలివేసి పొలాని ఆరబెట్టాలని తెలియజేశారు వర్షాలు వచ్చే అవకాశం ఉంది కాబట్టి రైతులు త్వరగా కోతలు కోసుకోవాలని తెలియజేశారు. తదుపరి నాటబోయే సజ్జ పంట పైన రైతులకు అవగాహన మరియు మెలుకువలు తెలియజేశారు. రైతులకు ఈ. పంట నమోదు, పియం కిసాన్ పైన తెలియజేశారు, పుల్లారెడ్డి పల్లె రైతు సేవ కేంద్రం తనిఖీ లో భాగంగా రిజిస్టర్లు పరిశీలించి రైతులకు అవసరమైన ఎరువులు అందుబాటులో ఉంచాలని తెలియజేశారు. రైతులకు ప్రకృతి వ్యవసాయ పద్దతిలో నవధాన్యాలు సాగుకు సంబంధించి పచ్చి రొట్ట విత్తనాలు 15 కేజీలు చొప్పున రైతులు చలుకోవడం వలన రైతులకు మరిన్ని ఉపయోగాలు ఉంటాయని అలాగే భూమిలో వేయాల్సిన ఎరువులు తగుముఖం పట్టడం వలన రైతులకు ఖర్చులు కూడా తగ్గి భూమికి, మరియు మొక్కలకు కావలసిన పోషకాలు అందుతాయాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రు వ్యవసాయ సహాయకులు హర్షవర్ధన్ రెడ్డి, సునీల్, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది వినీల, వసంత కుమారు, మార్కు, రామకోటి, రైతులు పాల్గొన్నారు

## టెట్ నుండి ఇన్ సర్వీస్ టీచర్స్‌ను మినహాయించండి..!



**గోపవరం, మేజర్‌న్యూస్:** టెట్ నుండిఇన్ సర్వీస్ టీచర్స్ ను మినహాయించలంటు ఎస్‌టియు నాయకులు బద్వేల్ ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్ టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ రితీష్‌రెడ్డి వారిని మంగళవారం కలిసి వారికి వివరిస్తూ రెండు మూడు దశాబ్దాలుగా ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న వారందరికీ టెట్ తప్పనిసరి అన్న నిబంధనను రద్దు చేయాలని కోరుతూ బద్వేలు శాసన సభ్యురాలు డి. సుధ, తెలుగుదేశంపార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ కె.రితీష్ కుమార్ రెడ్డిలను ఎస్టియు నాయకులు కలిసి మెమొరాండం సమర్పించడం జరిగినది. టెట్ అనేది ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు గుదిబండలా మారిందని వారు తెలిపారు. విద్యా హక్కు చట్టం ప్రకారం 2009 తర్వాత ఉపాధ్యాయులుగా నియామకాలు పొందిన వారికి టెట్ అవసరం లేదన్నారు.కానీ సుప్రీంకోర్టు ఆదేశాలపై రివ్యూ పిటిషన్ గాని లేదా చట్టసవరణ చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. సీనియర్ ఉపాధ్యాయులు డీఎస్సీ ద్వారా ఎంట్రెన్స్ పాసై, కలెక్టర్ల అధ్యక్షతన ఇతర సభ్యులతో కూడిన కమిటీ ఆధ్వర్యంలో నియమింఎబడిన ఉపాధ్యాయులందరినీ టెట్ రాయమనడం ఎంతవరకు సమంజసమని వారు పేర్కొన్నారు. 40,50 సంవత్సరాల వయస్సు నిండిన ఉపాధ్యాయులను వారు బోధించే సబ్జెక్టు కాకుండా ఇతర సబ్జెక్టుల సిలబస్ తో కూడిన టెట్ పరీక్ష రాయమనడం సమంజసం కాదన్నారు.ఏఐఎస్టిఎఫ్,ఏఐఎఫ్ఇటివో లాంటి జాతీయస్థాయి ఉపాధ్యాయసంఘాలు ఇన్ సర్వీస్ టీచర్స్ తరపున సుప్రీం కోర్టులో రివ్యూ పిటిషన్ వేశాయని, అదేవిధంగా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు రివ్యూ పిటిషన్ వేసేలా కృషి చేయాలని కోరారు. ఈ విషయంపై స్పందించిన ఎమ్మెల్యే, టిడిపి ఇన్చార్జి మాట్లాడుతూ న్యాయ సమ్మతమైన ఉపాధ్యాయుల ఆవేదనను ప్రభుత్వాల దృష్టికి తీసుకువెళ్లి ఉపాధ్యాయులు అందరిని టెట్ నుండి మినహాయించేలా సుప్రీంకోర్టులో రివ్యూ పిటిషన్ వేయడంతో పాటు, అవసరమైతే చట్ట సవరణ చేసేలా తమ వంతు కృషి చేస్తామన్నారు. ఇప్పుడు జరుగుతున్న మొదటి సమ్మేటివ్ అసెస్మెంట్ పరీక్షలు ప్రాథమిక స్థాయిలో విద్యార్థులకు తలకు మించిన భారంలా తయారైందని , వాటిని విద్యాశాఖ ఉన్నతాధికారులు సమీక్షించి, సబ్జెక్టు బోధించే నిపుణులతో ప్రశ్నాపత్రాలు తయారు చేయించాలని కోరినారు. ఈ కార్యక్రమంలో ఎస్ టి యు రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి పి రమణారెడ్డి, జిల్లా ఆర్థికకార్యదర్శి యు. సుబ్రహ్మణ్యం, రాష్ట్ర కౌన్సిలర్లు పి.వి.కృష్ణారెడ్డి ఎన్.వెంకటసుబ్బయ్య, సీనియర్ నాయకులు చింతం రెడ్డి రామచంద్రారెడ్డి, రీజనల్ కన్వీనర్ ఎం సుబ్బరాయుడు,కోకన్వీనర్ రెడ్డివరప్రసాద్ బద్వేలు, గోపవరం, బి.మఠం, అట్లూరు మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గిరిజనుల సమస్యలు పరిష్కరించండి

ఎస్టీ కమిషన్ చైర్మన్‌ను కోరిన శివశంకర్



**కడపటౌన్, మేజర్‌న్యూస్:** అమరావతిలోని రాష్ట్ర సెక్రటేరియట్‌లో ఆంధ్రప్రదేశ్ ఎస్టీ కమిషన్ చైర్మన్ సోలా బుజ్జి రెడ్డి, ఎస్టీ కమిషన్ మెంబర్ వెంకటప్పలను గిరిజన ఐక్యవేదిక రాష్ట్ర కార్యదర్శి సొరకాయల శివశంకర్, వైఎస్సార్ కడప జిల్లా గిరిజన నేతలు మర్యాదపూర్వకంగా కలిశారు. వారికి పూల బుకే అందజేసి, శాలువా కప్పి సత్కరించారు. ఈ సందర్భంగా శివశంకర్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా గిరిజనులు అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కొందరు ఇతర కులస్తులు గిరిజనుల మంటూ నకిలీ సర్టిఫికెట్లు తీసుకొని ఉద్యోగాలు పొందడంతో అసలైన గిరిజనులు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అలాంటి వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి గిరిజనులకు ఇతోధికంగా సాయం అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రభుత్వం అందించే పథకాలపై అవగాహన లేకపోవడంతో చాలా మంది గిరిజనులు వాటిని పొందడం లేదన్నారు. ఆర్థికంగా, సామాజికంగా ఎంతో వెనకబడి ఉన్న గిరిజనులకు ప్రభుత్వం అత్యధిక నిధులు కేటాయించి వారిని ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. తాండాలు,గిరిజన గ్రామాలకు రోడ్డు రవాణా సౌకర్యాలు కల్పించాలని కోరారు. గిరిజన యువతకు ప్రభుత్వ పథకాలు అందించి బ్యాంకులలో రుణాలు అందించి ఆర్థికంగా చేయూతనందించాలని కోరారు. సానుకూలంగా స్పందించిన చైర్మన్ మాట్లాడుతూ గిరిజనుల సమస్యలపై ప్రత్యేక దృష్టిసారించి వాటి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

## చింతకొమ్మదిన్నెలో వ్యాసరచన పోటీలు



**చింతకొమ్మదిన్నె మేజర్‌న్యూస్ :** 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను పురస్కరించుకొని చింతకొమ్మదిన్నెలోని స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్‌లో గ్రంథాలయాల అవసరంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పాఠశాల హెడ్‌మాస్టర్ శోభారాణి ఆధ్వర్యంలో 8, 9, 10వ తరగతి విద్యార్థుల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో హెడ్‌మాస్టర్ శోభారాణి తో పాటు ఉపాధ్యాయులు గంగాధర్, రెడ్డెన్న, ఇంచార్జ్ హెడ్‌మాస్టర్ రామాంజుల రెడ్డి, శ్రీధర్ మూర్తి, గ్రంథాలయ అధికారి పి. ఇబ్రహీం పాల్గొన్నారు. విద్యార్థులు ఉత్సాహంగా స్పందించి వ్యాసరచనలో తమ ప్రతిభను ప్రదర్శించారు. జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు రోజు 20వ తేదీన ఈ పోటీలలో విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేస్తామని గ్రంథాలయ అధికారి పి. ఇబ్రహీం తెలిపారు.

## విభజన చట్టాలు అమలుకు డిమాండ్

### ఏపిసిసి ముఖ్య అధికార ప్రతినిధి డా.ఎన్.తులసిరెడ్డి



**వేంపల్లె మేజర్‌న్యూస్:** రాయలసీమకు బిజెపి ఒక శని గ్రహంలా, టిడిపి, వైకాపాలు రాహుకేతువులుగా దాపురించాయని ఏపిసిసి ముఖ్య అధికార ప్రతినిధి డా.ఎన్.తులసిరెడ్డి ధ్వజమెత్తారు. ఆ పార్టీల పాలనలో రాయలసీమకు అనేక మోసాలు, ద్రోహాలు, అన్యాయాలు జరిగాయన్నారు. రాయలసీమ అత్యంత వెనుకబడిన ప్రాంతమని శివరామకృష్ణ కమిషన్, శ్రీకృష్ణ కమిషన్ నివేదికలు స్పష్టం చేశాయన్నారు. నవంబర్ 18కీ రాయలసీమ ప్రాంతానికి అవినాభావ సంబంధం ఉందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రాయలసీమ ప్రాంతంపై ప్రత్యేక దృష్టి సారించాలని, రాయలసీమ నామకరణ దినంగా ప్రకటించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే విభజన చట్టంలో పేర్కొన్న అంశాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం పూర్తి చేసి, పంట పొలాలకు నీరు అందించే దిశగా చర్యలు తీసుకోవాలని కోరారు.

## బాలికల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

### శెట్టివారిపల్లెలో బేటిబచావో - బేటి పడావో



**మైదుకూరు మేజర్‌న్యూస్ :** బాలికల సంక్షేమాన్ని ప్రోత్సహించి వారికి అన్ని విధాల సహాయ సహకారాలు అందించాలని మైదుకూరు ప్రాజెక్ట్ సిడిపిఓ యస్.శ్రీదేవి పేర్కొన్నారు. మంగళవారం స్థానిక శెట్టివారిపల్లి హైస్కూల్ ఆవరణంలో సిడిపిఓ ఎస్. శ్రీదేవి అధ్యక్షతన బేటిబచావో - బేటి పడావో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భారతదేశంలో 1960 నుండి పురుషుల మధ్య సమతుల్యత తగ్గిందన్నారు. ఈ కారణంగా ప్రధాని నరేంద్ర మోడీ 2015 జనవరి 22వ తేదీన ఈ కార్యక్రమాన్ని హర్యానా రాష్ట్రంలోని పానిపట్ జిల్లాలో ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ పథకం యొక్క ముఖ్య ఉద్దేశం లింగవివక్షత, బాలికల సంక్షేమాన్ని ప్రోత్సహించడం వీరి చదువులకు అండగా ఉండడం కోసం బాలికల సామర్థ్యాన్ని మెరుగు పరచడం కోసం అని ఆమె తెలియజేశారు. వార్డు కౌన్సిలర్ పి. వెంకటేష్ మాట్లాడుతూ మనం అందరం కృషి చేసి మన పల్లెల్లో బాల్య వివాహాలు అరికట్టి అమ్మాయిలను విద్యా, ఉద్యోగాలల్లో ఎదిగేలా చేద్దామని పిలుపునిచ్చారు. మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సుమధుర మాట్లాడుతూ సెక్స్ రేషియోని పెంచాలని మరియు పీసీపీఎన్ డిటి కేజీయా యాక్ట్ ని గురించి భ్రూణహత్యలు నివారించాలని తెలియజేశారు. హైస్కూల్ ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు రామసుబ్బన్న మాట్లాడుతూ అమ్మాయిలను అన్ని రంగాల్లో ప్రోత్సహించాలని కోరారు.మెప్మా టిఈ మాట్లాడుతూ అమ్మాయిలను బాగా చదివించి మంచి భవిష్యత్తు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమలో ఐ సి డి ఎస్ సూపర్వైజర్ జె. ప్రశాంతి, వన్ స్టాప్ సెంటర్ మానస, మహిళా పోలీస్ మైథిలి,వార్డు మెంబర్లు, అంగన్వాడీ టీచర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# పనిచేయని ప్రింటర్లు... సచివాలయాల్లో తిప్పలు

### కడప నగరపాలక సంస్థ అధికారుల తీరు బేజారు

**కడప క్రైమ్ మేజర్‌న్యూస్ :** కడప నగరపాలక సంస్థ పరిధిలోని 17 సచివాలయాల్లో ప్రింటర్లు, కంప్యూటర్లు సైతం పనిచేయక ప్రజలు ముప్పతిప్పలు పడుతున్నారు. ప్రజలకు చేరువలో సేవలు అందివ్వడానికి సచివాలయాలు ఉన్న ధ్రువపత్రం ఇవ్వడానికి ప్రింటర్లు లేక ఆపసోపాలు ఎదురవుతున్నాయి. వీటికోసం దూరం వెళ్లాల్సి వస్తుంది. నెలల తరబడి ప్రింటర్లకు మరమ్మత్తులు చేయకుండా మూలన పడేయడంతో ప్రజలకు సమస్యలు ఎదురవుతున్నాయి.సచివాలయాల్లో పొందిన సేవకు సంబంధించిన ధ్రువపత్రము పిడిఎఫ్ రూపంలో చరవానికి పెడితే ఎక్కడ జిరాక్స్ సెంటరు ఉంటుందో అక్కడికి వెళ్లి ప్రింట్ తీయించుకోవాల్సిన దుర్భర పరిస్థితి ప్రజలకు ఎదురవుతుంది. అనేక సచివాలయాల్లో కంప్యూటర్లు సైతం పని చేయక ప్రజలకు సమాధానం చెప్పుకోలేని పరిస్థితుల్లో అక్కడ ఉద్యోగస్తులు సమస్యలు ఎదుర్కొంటున్నారు. వీటినన్నిటిని పర్యవేక్షించాల్సిన నగరపాలక సంస్థలోని ఓ అధికారి మాత్రం సచివాలయాల్లోని కంప్యూటర్, ప్రింటర్ల సమస్యల గురించి మాత్రం ఆలోచన చేయడం లేదనేది ఆరోపణలు వినిపిస్తున్నాయి. సచివాలయ సిబ్బంది అనేకమార్లు పై అధికారులకు విన్నవించుకున్న సమస్యలు మాత్రం తీరడం లేదని కొంతమంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నగర శివారులలోని కొన్ని సచివాలయాలలో కూడా ఇలాంటి సమస్యలు ఉండటం వల్ల ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.




**త్వరలోనే సమస్యను పరిష్కరిస్తాం :**



సచివాలయాల్లోని కంప్యూటర్లు, ప్రింటర్లు పనిచేయకపోవడంతో మరమ్మతు చేసేందుకు అవకాశం లేనందువల్ల ఎక్కువ రోజులు సమయం పట్టింది. వాటి స్థానంలో కొత్త కంప్యూటర్లు, ప్రింటర్లను ఏర్పాటు చేసేందుకు టెండర్లు పిలుస్తున్నాం. త్వరలోనే సమస్యను పరిష్కరించేందుకు ప్రయత్నం చేస్తున్నాం.
**- రాకేష్‌చంద్ర , ఆడిషనల్ కమిషనర్, నగర పాలక సంస్థ , కడప**

## సిపిఐ ఆధ్వర్యంలో జనగణనతో పాటు కులగణన చేపట్టాలి

### సిపిఐ మైదుకూరు ఇన్‌ఛార్జి నాగసుబ్బారెడ్డి

**మైదుకూరు మేజర్‌న్యూస్ :** సిపిఐ ఆధ్వర్యంలో జన గణనతోపాటు కుల గణన చేపట్టాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మరియు మైదుకూరు ఇంచార్జి నాగసుబ్బారెడ్డి అన్నారు. నేడు దేశవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమం చేపట్టడం జరిగింది. అందులో భాగంగా మైదుకూరు అంబేద్కర్ కూడలి నందు నిరసన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన భారత కమ్యూనిస్టు పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు మరియు మైదుకూరు ఇంచార్జ్ నాగసుబ్బారెడ్డి అలాగే సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీరాములు మాట్లాడుతూ సమానత్వం సామాజిక న్యాయం సాంఘిక భద్రత అందరికీ దక్కాలంటే కుల గణన చేపట్టాలని దీని ప్రాతిపదికపై అన్ని రంగాలలో రిజర్వేషన్లు కల్పించాలని అలాగే పంచాయతీ సర్పంచ్ దగ్గర నుంచి దేశ ఉన్నతమైన పార్లమెంట్ వరకు కులగణన ప్రకారమే రిజర్వేషన్లు వర్తింపజేయాలని అప్పుడే దేశం అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందన్నారు. కావున జనగణనతోపాటు కులగణనకూడా చేపట్టాలని ఇప్పటికే తెలంగాణ రాష్ట్రంలో కులగణన చేయడం జరిగిందని మన రాష్ట్రంలో దేశంలో కూడా జనగణనతో పాటు కులగనన చేయాలని డిమాండ్




చేశారు. ఈ కార్యక్రమంలో భారత కమ్యూనిస్టు పార్టీ నియోజకవర్గ సహాయ కార్యదర్శి ఎస్ షావలి భారత కమ్యూనిస్టు పార్టీ కార్యవర్గ సభ్యులు బివి శ్రీనివాసులు.బి పీరయ్య,బాలసుబ్బయ్య, భారత కమ్యూనిస్టు పార్టీ పట్టణ కార్యదర్శి సుబ్బరాయుడు, నాయకులు ఓబులేసు,కిష్టమ్మ, బాలయ్య, రామారావు, ఓబులమ్మ మరియు కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## నడిరోడ్డుపై ఎన్నాళ్లీ నిరీక్షణ



**బ్రహ్మంగారిమఠం మేజర్‌న్యూస్ :** పేరుకే పుణ్యక్షేత్రం కానీ బ్రహ్మంగారిమఠం వచ్చు భక్తులకు నిలువ నీడ లేని పరిస్థితి నిత్యం పదుల సంఖ్యలో వాహనాల్లో ఇటువంటి ఆర్టీసీ బస్సుల్లోనూ వేళల్లో భక్తులు వస్తుంటారు. బస్సు దిగగానే ఎటుపోవాలో అర్థం కాని పరిస్థితి గతంలో నాలుగు రోడ్ల కూడలిలో బస్సుషెల్టర్ ఉండేది. రోడ్డు వెడల్పులో భాగంగా గత ప్రభుత్వంలో దాన్ని కూల్ చేశారు. దాదాపు దాదాపు ఏళ్లు గడుస్తున్న మూడు ఏళ్లు గడుస్తున్న అటు ఆర్టీసీ గాని ఇటు ప్రభుత్వం గానీ బస్ షెల్టర్ నిర్మించాలన్న ఆలోచన రాకపోవడం భక్తులకు మనోవేదన మిగిల్చింది. వచ్చిన భక్తులు బస్సు కోసం నడిరోడ్డుపై నిలబడాల్సిన పరిస్థితి వచ్చింది. ఎండైనా వానైనా దిక్కులేని వారిలా రోడ్డుపై నిల్చడం కొందరు భక్తులు నామోసుగా ఫీల్ అవుతున్నారు. ఇలాంటిపర్యాటక ప్రదేశంలో కనీస వసతి నిర్మించకపోవడం దారుణమని వాపోతున్నారు.

## విద్యార్థులకు భూసార పరీక్షల ప్రాముఖ్యతపై అవగాహన

### అగ్రికల్చర్ అధికారి సాయి జ్యోతి

**బద్వేల్ మేజర్‌న్యూస్ :** బద్వేలు మండలం పరిధిలోని బాలికల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు వైయస్సార్ కడప జిల్లా సాయిల్ టెస్టింగ్ లేబరేటరీ ఏవోలు స్కూల్ సాయిల్ హెల్త్ ప్రోగ్రాం2025 పైన విద్యార్థులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఏవో సాయి జ్యోతి మాట్లాడుతూ విద్యార్థులకుభూసార పరీక్షల యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ మట్టి నమూనాల సేకరణ పద్ధతులు మరియు మట్టి నమూనా సేకరణలో తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించడం జరిగింది సేకరించిన మట్టి నమూనాలను విశ్లేషణ చేసే పద్ధతులను మరియు మరియు వివిధ పోషకాల గురించి వాటి లోపాల గురించి గురించి వివరించడం జరిగింది భూసార పరీక్ష విశ్లేషణ ఫలితాల ఆధారంగా సాయిల్ హెల్త్ కార్డు ద్వారా ఎరువులను తగిన మోతాదులో పంటలకు ఎలా వాడాలో వివరించడం జరిగింది భూసార పరీక్ష కేంద్రం ఏవో భారతి మాట్లాడుతూ మట్టి నమూనా సేకరించినప్పుడు మొబైల్ యాప్ లో డేటాఎలా పొందుపరచాలో మరియు భూసార పరీక్ష ఫలితాలను సాయిల్ హెల్త్‌కార్డ్ వెబ్‌సైట్ నందుఎలా పొందుపరిచాలో విద్యార్థులకు మరియు ఉపాధ్యాయులకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్కూలు హెడ్మాస్టర్ సైన్స్ టీచర్ బద్వేలు అగ్రికల్చర్ అసిస్టెంట్ మరియు విద్యార్థులు పాల్గొనడం జరిగింది..



సూర్య
www.suryaa.com
బుధవారం
19 నవంబర్ 2025

## గంథాలయ ఆధ్వర్యంలో క్రీడా పోటీలు



**వేంపల్లె మేజర్‌న్యూస్ :** జాతీయ 58వ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా స్థానిక గ్రంథాలయ శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆట పాటల పోటీలు నిర్వహించారు. మంగళవారం స్థానిక ఎంపిపి పాఠశాలలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ఎంఇఓలు వెంకట్రామిరెడ్డి, స్టాలిన్ ఐజాక్‌లు పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ విధ్యార్థులు చదువుతో పాటు ఆటల పోటీల్లో కూడా రానించాలని, విధ్యార్థి దశలోనే క్రమశిక్షణ, పట్టుదల కలిగి ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారిణి వనజ కుమారి, పాఠశాల హెచ్‌ఎం ఆంజనేయులు, ఉపాధ్యాయులు సులోచన, సుకన్య, రాజేశ్వరి, చంద్రకళావతి తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి పోటీలకు నాగచైతన్య



**లింగాల మేజర్‌న్యూస్:** లింగాల మండలంలోని పార్నంపల్లి పాఠశాలలో చదువుతున్న విద్యార్థి నాగచైతన్య కడప జిల్లా రైల్వే కోడూరులో నవంబర్ 14 నుండి 16 వ తేదీ వరకు జరిగిన ఆంధ్ర ప్రదేశ్ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్ 19 బేస్ బాల్ రాష్ట్రస్థాయి క్రీడలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పార్నపల్లి లో పదవ తరగతి చదువుతున్న చల్ల నాగచైతన్య అత్యంత ప్రతిభ కనబరిచి జాతీయస్థాయి బేస్ బాల్ టోర్నమెంట్ కు ఎంపిక అయ్యాడని పాఠశాల హెడ్మాస్టర్ అర్జున్‌రెడ్డి, పిడి విక్టర్ తెలిపారు.జాతీయస్థాయి క్రీడలకు ఎంపికైన నాగచైతన్య జనవరి మాసం రెండో వారంలో ఢిల్లీలో జరగబోవు జాతీయస్థాయి బేస్ బాల్ టోర్నమెంట్లో పాల్గొంటాడని పీడి విక్టర్ తెలిపారు.నాగచైతన్య జాతీయస్థాయికి ఎంపిక కావడంపై లింగాల మండల ఎంఈఓ లు,విశ్వనాథ రెడ్డి, రామకృష్ణయ్య మరియు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు జాతీయ స్థాయికి ఎంపిక కాబడిన చెల్లా నాగచైతన్యను అభినందించారు.

## సీఎం చంద్రబాబు నాయుడు పర్యటనను విజయవంతం చేయాలి : గంధం మోహన్ బాబు

**చింతకొమ్మదిన్నె మేజర్‌న్యూస్ :** పెండ్లిమర్రి మండలంలో బుధవారం మధ్యాహ్నం 12 గంటలకు ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పర్యటించనున్నారు. అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ నిధులు విడుదల కార్యక్రమాన్ని వెల్లటూరు జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రాంగణంలో నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేసారు.ముందుగా ముఖ్యమంత్రి హెలిప్యాడ్ నుండి పెండ్లిమర్రి మండలం చెర్లోపల్లి మెయిన్‌రోడ్డు గంగమ్మ గుడి వద్ద ఏర్పాటు చేసిన రచ్చబండ కార్యక్రమంలో పాల్గొంటారు. అనంతరం పక్కనే ఉన్న పొలంలో రైతులతో ముఖాముఖి సమావేశం నిర్వహించనున్నారు. తదనంతరం పెండ్లిమర్రి%-%వెల్లటూరు మధ్య పెట్రోల్ బంకు వద్ద తెలుగుదేశం పార్టీ కార్యకర్తల సమావేశంలో ముఖ్యమంత్రి పాల్గొననున్నారు. ఈ సమావేశ విజయవంతం కోసం తెలుగుదేశం, బిజెపి, జనసేన కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, యువకులు విస్తృతంగా హాజరుకావాలని నాగిరెడ్డి పల్లె సొసైటీ చైర్మన్ గంధం మోహన్ బాబు పిలుపునిచ్చారు.

## నేటి నుంచి సత్య సాయిబాబా శతజయంతి వేడుకలు

**వేంపల్లె మేజర్‌న్యూస్:** భగవాన్ శ్రీ సత్యసాయి బాబా శతవర్ష జన్మదినోత్సవం సందర్భంగా నేటి నుంచి ఆయా వేడుక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వేంపల్లె శ్రీసత్యసాయి సేవా సమితి కన్వీనర్ కుంచా సాయినాథ్ వెల్లడించారు. ఈనెల 19న స్థానిక ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బిస్కెట్ ల పంపిణీ, 20న ఉదయం నగర సంకీర్తన కార్యక్రమం, వ్యాసరచన పోటీలలో విజేతలకు బహుమతులు, అన్నప్రసాదం ఏర్పాటు, 21న మొక్కలు నాటడం, పేదలకు అన్నప్రసాదం, 22న పేదలకు వస్త్రాల పంపిణీతో పాటు అన్నప్రసాదం, 23న భగవాన్ శ్రీ సత్యసాయి బాబా శతవర్ష జన్మదినోత్సవం సందర్భంగా ఓంకారం, సుప్రభాతం, అభిషేకం తదితర విశేష పూజలు, స్వామి వారి చిత్రపటంతో మంగళ వాయిద్యాలతో గ్రామోత్సవం నిర్వహించనున్నారు. ఈ వేడుక కార్యక్రమాల్లో భక్తులు పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.

## బాల్య వివాహాల నివారణకు ఒక్కరూ కృషి చేయాలి : సీడిపిఓ శాంతమ్మ



**చెన్నూరు మేజర్‌న్యూస్ :** బాల్య వివాహాల నివారణకు ప్రతి ఒక్కరు కృషిచేయాలని సీడిపిఓ శాంతమ్మ అన్నారు.జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారి ఆదేశాల మేరకు మండలంలోని రామనపల్లి గ్రామ పంచాయతీలో మంగళవారం "బాలికే భవిష్యత్తు"అనే అంశం పై ఐసీడిఎస్ సూపెర్వైజర్ గురమ్మ ఆధ్వర్యంలో మండల స్థాయి బాల్య వివాహాల నివారణ,బాలల రక్షణ పై చైతన్య సభ (బేటీ బచావో- బేటీ పడావో)ను నిర్వహించారు.ఈ సమావేశానికి సిడీపీఓ శాంతమ్మ హాజరయ్యారు.ఈ సందర్భంగా సిడీపీఓ మాట్లాడుతూ బాల్యవివాహాల ప్రమాదాలు,వాటి నివారణ అలాగే చైల్డ్ హెల్ప్‌లైన్ 1098 వినియోగం పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. పిల్లల రక్షణ చట్టపరమైన నిబంధనలు,పోక్సో చట్టం,ప్రభుత్వ పథకాల పై వివరించారు.అనంతరం ఎంపీడీవో కిరణ్ మోహన్ రావు మహిళా సాధికారత ప్రాధాన్యత పై ప్రసంగించారు.మండల విద్యాశాఖ అధికారి గంగిరెడ్డి మాట్లాడుతూ తల్లిదండ్రులు పిల్లలు స్కూల్ నుండి వచ్చిన తరువాత వారి విషయాలను తెలుసుకోవాలని సూచించారు. సిహెచ్ఓ లక్ష్మీదేవి బాల్య వివాహాల దుష్పరిణామాలను వివరించగా పంచాయతీ సెక్రటరీ గురువేశ్వరరావు ప్రతి నెల గ్రామంలో బాల్యవివాహాల నిరోధానికి సంబంధించిన అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. బాల్యవివాహాలు చట్టవిరుద్ధమని గుర్తు చేస్తూ ఇలాంటి సంఘటనలు గమనించిన వెంటనే కేంద్ర తెలిపిన హెల్ప్‌లైన్ నంబర్లకు సమాచారమివ్వాలని హెల్ప్‌లైన్ నంబర్లు చైల్డ్ హెల్ప్‌లైన్ 1098,వనిత హెల్ప్‌లైన్ 181,పోలీస్ హెల్ప్‌లైన్ 100 అధికారులు ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ వై.గురమ్మ,ఇంచార్జి డిప్యూటీ ఎంపిడిఓ గురువేశ్వర రావు,అంగన్‌వాడీ టీచర్లు, ఎంఎస్‌కె,ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## వార్డు సచివాలయాల పనితీరుపై ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి ఆరా



**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందుల పట్టణంలోని పలు వార్డు సచివాలయాలను శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి ఆకస్మికంగా సందర్శించి పరిశీలించారు. ప్రజలకు అందిస్తున్న సేవల నాణ్యత, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు స్థితి, సిబ్బంది హాజరు మరియు పనితీరును స్వయంగా పరిశీలించిన ఎమ్మెల్సీ సిబ్బందితో సమావేశమై పలు అంశాలను ప్రశ్నించారు.భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి మొదటగా పట్టణంలోని ఉలిమెళ్ళ, చెన్నారెడ్డి కాలనీ, మరియు గుంతబజార్ వార్డు సచివాలయాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన సచివాలయ సిబ్బంది హాజరుపట్టికను పరిశీలించి, మొత్తం ఎంతమంది సిబ్బంది పనిచేస్తున్నారో అడిగి తెలుసుకున్నారు. సచివాలయాల నియమితమైన కార్యకలాపాలు, సోమవారం గ్రీవెన్స్ డే ఎలాంటి అంతరాయం లేకుండా జరుగుతుందా? ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులు, అభ్యర్థనలు తక్షణమే పరిష్కరించేందుకు అధికారులు ఎంత మేరకు స్పందిస్తున్నారా? వంటి అంశాలపై వివరాలు సేకరించారు. ప్రజా సమస్యలను అత్యంత వేగంగా పరిష్కరించేలా మరింత సమర్థవంతమైన చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. ముఖ్యంగా ప్రభుత్వ సేవలకు సంబంధించిన సదరన్ స్లాట్ బుకింగ్ ప్రక్రియను పరిశీలించి, అది సజావుగా అమలవుతుందా లేదా అని ఆరా తీశారు. ప్రజలకు అవసరమైన సేవలను ఎటువంటి జాప్యం లేకుండా అందించాలని సిబ్బందికి సూచించారు. ముఖ్యంగా, హెల్త్ కార్డులలో కొత్తగా కుటుంబ సభ్యుల పేర్లను నమోదు చేయడానికి సంబంధించి పోర్టల్‌లో ఆప్షన్ అందుబాటులో లేకపోవడం వల్ల ప్రజలకు సేవలు అందించడంలో జాప్యం జరుగుతోందని సిబ్బంది తెలియజేశారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు ప్రభుత్వం తీసుకువచ్చిన సచివాలయ వ్యవస్థ అత్యంత కీలకమని, ప్రజలు ఎదుర్కొంటున్న సాంకేతిక మరియు పరిపాలనా సమస్యలను త్వరితగతిన పరిష్కరించడమే తమ లక్ష్యమని ఎమ్మెల్సీ గారు పేర్కొన్నారు. ప్రజా సేవలు మరింత సమర్థవంతంగా సాగేందుకు అవసరమైన మార్పులను ప్రభుత్వ స్థాయిలో ప్రతిపాదించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కడప పార్లమెంట్ కార్యదర్శి బొజ్జ మైసూరా రెడ్డి, గంగిరెడ్డి జ్ఞానేశ్వర్ నాయుడు పాల్గొన్నారు.

## ఢిల్లీలో దళితుల ఆత్మగౌరవ మహా ప్రదర్శన

**చింతకొమ్మదిన్నె మేజర్‌న్యూస్ :** సుప్రీంకోర్టు ప్రధానన్యాయమూర్తి జస్టిస్ గవాయిపై జరిగిన దాడిని ఖండిస్తూ చింతకొమ్మదిన్నె మండలం కడప జిల్లాకు చెందిన ఎంఆర్పీఎస్, ఎంఎస్ పి, బుడగ జంగం సంఘం రాష్ట్ర అధ్యక్షులు తాడికొండ కొండయ్య, ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు కె.ఎన్. రాజు మాదిగ, నిన్నటి దినం ఢిల్లీలో పెద్ద ఎత్తున "దళితుల



ఆత్మగౌరవ మహా ప్రదర్శన" నిర్వహించారు. కార్యక్రమంలో సుమారు 50 మంది నాయకులు పాల్గొన్నారు. ఎంఎస్పి కడప జిల్లా అధ్యక్షుడు కేఎన్ రాజు మాదిగ మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి దళితులపై అనేక దాడులు జరుగుతున్నా వాటిని అరికట్టేందుకు బి.ఆర్. అంబేద్కర్ రాజ్యాంగంలో ఎన్నో చట్టాలు చేర్చారని తెలిపారు. దళితులపై దాడులు జరిగితే కఠిన చర్యలు తీసుకునేందుకు పార్లమెంటు కూడా పలు చట్టాలు ప్రవేశపెట్టినప్పటికీ ప్రస్తుతం దేశంలోని అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టును కూడా అగ్రవర్ణాల దాడులు విడవటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయిపై దాడి జరిగిందని అటువంటి దాడి చేసిన వారిపై ఇప్పటికీ తగిన చర్యలు తీసుకోకపోవడం దేశానికి చెడ్డపేరు తెస్తోందని అన్నారు. పరిపాలనలో కీలకమైన బాధ్యతలు వహించే అధికారులు నాయకులు ఇటువంటి దాడులను అరికట్టేందుకు వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో దేశవ్యాప్తంగా ఉన్న అన్ని రాష్ట్రాల దళితులను సమీకరించి ఢిల్లీలో మహా ధర్నాకు సిద్ధమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సాన గంగరాజు మాదిగ, కైపు భాస్కర్ మాదిగ, చుక్క గంగులయ్య మాదిగ, రావుల రాజ మాదిగ, ఎమ్మార్పీఎస్ నాయకులు, బుడగ జంగం నాయకులు పాల్గొన్నారు.

## శివారు ప్రాంతాల్లో కంపు కంపు

### మురుగునీటి పారుదల వ్యవస్థ అధ్వానం పట్టించుకోని అధికారులు

**కడప క్రైమ్ మేజర్‌న్యూస్ :** కడప నగరపాలక సంస్థ పరిధిలోని శివారు ప్రాంతాలలో పారిశుద్ధ్యం పడకేసింది. సరైన మురుగు నీరు పారుదల వ్యవస్థ, సరైన దారులు లేక ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. మురుగునీరు, వ్యర్థాలు, చెత్తాచెదారంతో కాలువలు నిండిపోయాయి. రోజుల తరబడి కాలవలు శుభ్రం చేసే వారే కనుమరుగయ్యారు. మురుగునీరు నిల్వ ఉండడం వల్ల దోమలు వృద్ధి చెంది వ్యాధుల బారినపడుతున్నారు. మురుగు కాలవలు అద్వానంగా మారాయి. ఇప్పటికీ కొన్నిచోట్ల కట్టడాలు లేవు. రోడ్డు పక్కనే మురుగునీరు నెలల తరబడి నుంచి నిలవ ఉన్నాయి. సంబంధించిన అధికారులు అటువైపు కానీ పాలకులు గానీ తొంగిచూసిన పాపాన పోలేదు. నిల్వ ఉన్న



మురుగునీరు బయటికి వెళ్లే మార్గం లేక అక్కడ ప్రజలు తీవ్ర ఇబ్బందులకు దోమలతో సతమతమవుతున్నారు. నగరానికి ఆనుకొని ఉన్న పుష్పగిరి స్కూల్ ఏరియాలలో సరైన డ్రైనేజీ వ్యవస్థ, రోడ్లు ఇప్పటికి ప్రజలకు అందనంత దూరంలో ఉండడంవల్ల ఏ చిన్నపాటి వర్షం వస్తే చాలు ఆ ప్రాంతమంతా మురుగు, బురదతో నిండిపోతుంది. కనీసం కాలు తీసి కాలు పెట్టలేని పరిస్థితి ఏర్పడిందని ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు సమస్యలు సత్వరమే పరిష్కరించాలని నగర ప్రజల కోరుతున్నారు.



## నేడు అన్నదాత సుఖీభవ రెండో విడత విడుదల

### టిడిపి ఇన్చార్జ్ రితీష్ రెడ్డి



గోపవరం మేజర్‌న్యూస్ : నేడుఅన్నదాత సుఖీభవ రెండో విడత లాంచింగ్ కార్యక్రమాన్ని మధ్యాహ్నం 1.30 నిమిషాలకు గోపవరం మండలం పెద్ద గోపురం గ్రామంలోని బొమ్మిడాల సుబ్బరాయుడు పొలంలో ఉన్న మిల్లు దగ్గర ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి కూటమి నాయకులు, కార్యకర్తలు, రైతులు యూనిటు క్లస్టర్ బూతు నాయకులు అందరూ పాల్గొనవలసిందిగా ఆయన కోరారు.

## ఎన్.సి.సి యువత దేశభక్తి వైపు నడిపిస్తుంది

### కెప్టెన్, కమాండింగ్ ఆఫీసర్ ఆర్.జే. అత్రే



**గోపవరం మేజర్‌న్యూస్** : ఎన్.సి.సి. యువతను దేశభక్తి వైపు నడిపిస్తోందని తిరుపతి ఎన్. సి. సి. ఎయిర్ ఫోర్స్ పదకొండవ బెటాలియన్ గ్రూప్ కెప్టెన్, కమాండింగ్ ఆఫీసర్ ఆర్.జే. అత్రే అన్నారు. నేడు ఆయన యన్.సి.సి.లో భాగం గా బద్వేల్,శ్రీ రాచపూడి నాగభూషణం డిగ్రీ, పీజీ (అటానమస్) కళాశాలను సందర్శించారు. ఎన్. సి. సి. లో శిక్షణను పొందే అవకాశం దొరకడం చాలా కష్టమని ఈ కళాశాల విద్యార్థులు ఈ విషయం లో ఉత్సాహం గా ఉండడం తనకు చాలా సంతోషం గా ఉందని ఆయన అన్నారు. కొన్ని దశాబ్దాలుగా ఎన్.సి.సి. శిక్షణను విద్యార్థులకు అందిస్తూ గొప్పపౌరులుగా తీర్చిదిద్దుతున్నందుకు కళాశాల యాజమాన్యాన్ని ఆయన అభినందించారు. ఆయన కళాశాల ప్రాంగణాన్ని పరిశీలించి ఎన్. సి. సి.ఎయిర్ ఫోర్స్ క్యాడెట్స్‌ను పలకరించి ఎన్.సి.సి. వల్ల వారికి కలిగే ఉపయోగాలను వివరించారు. అలాగే శ్రీ రాచపుడి నాగభూషణం ప్రైవేట్ ఐటీఐ కళాశాలను సందర్శించి ఐటీఐ విద్యార్థులకు ఆర్మీ ప్రాముఖ్యతను, అందులో చేరడం వల్ల ఎటువంటి ఉపయోగాలు ఉన్నాయో వివరించారు.ఐటీఐ విద్యార్థులకు ఆర్మీ లో సదవకాశాలు ఉన్నాయని ఆయన తెలిపారు ఈ కార్యక్రమం లో తిరుపతి ఎన్. సి. సి. ఎయిర్ ఫోర్స్ పదకొండవ బెటాలియన్ జూనియర్ వారెంట్ ఆఫీసర్, ట్రైనింగ్ ఇన్చార్జి వై.సంతోష్, కళాశాల పరిపాలన అధికారి రాచపుడి వెంకట సాయి కృష్ణ , కళాశాల ఎన్. సి. సి. లెఫ్టినెంట్ టి. బాల ఓబులేసు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల కోసం రోడ్లు వేయండి సీఎం కోసం కాదు

### అధికారులకు సత్య సాయినాథ్ శర్మ సూచన



కమలాపురం మేజర్‌న్యూస్ : రోడ్లు అభివృద్ధి, మరమ్మతులు చేయాల్సింది ప్రజల కోసం గాని ముఖ్యమంత్రి కోసం కాదని వైసిపి రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యుడు కాశీభట్ల సత్య సాయినాథ్ శర్మ అన్నారు.కమలాపురంలో మంగళవారం సాయంత్రం ఆయన తనను కలిసిన మీడియాతో మాట్లాడారు. నియోజకవర్గంలోని పెండ్లిమర్రి మండలానికి బుధవారం నాడు రాష్ట్ర ముఖ్యమంత్రి వస్తున్నాడని సంబంధిత అధికారులు హుటా హుటిన గుంతల మయమైన కడప వేంపల్లి రహదారికి తాత్కాలిక మరమత్తులు యుద్ధ ప్రాతిపదిక న చేస్తుండడం గమనిస్తుంటే అధికారులు ముఖ్యమంత్రి కోసం రోడ్లు వేస్తున్నారని ప్రజల కోసం కాదనే విషయం అర్థమవుతోందన్నారు. అనేక నెలలుగా గుంతల మయమై వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న కడప వేంపల్లి ప్రధాన రహదారి అభివృద్ధిని గాలికి వదిలేసిన అధికారులు ముఖ్యమంత్రి రాక నేపథ్యంలో తూతూ మంత్రంగా పైపైన కంకర గ్రావెల్ తోలుతూ తారు వేస్తూ గుంతలు పూడ్చడం,ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు .ముఖ్యమంత్రి వెళ్లే దారిలో మాత్రమే రోడ్డుకు మరమ్మతులు చేస్తున్నారన్నారు .దాదాపు కడప నుంచి వేంపల్లి వరకు రోడ్డు గుంతల మయమై వాహనదారులు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నప్పటికీ గత సంవత్సరన్న రకాలంగా వాహనదారులు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నప్పటికీ గత ఒకటిన్నర సంవత్సరాలుగా అధికారులు శ్రద్ధ కూడా పెట్టలేదన్నారు.వ ముఖ్యమంత్రి రాక కోసం చేస్తున్న తాత్కాలిక మరమ్మత్తులు ఎన్ని రోజులు ఉంటాయో అధికారులకే తెలియాలన్నారు .ఇప్పుడు కూడా కేవలం ముఖ్యమంత్రి పర్యటించే ప్రాంతంలో మాత్రమే కాకుండా కడప నుంచి వేంపల్లి వరకు రహదారిని పూర్తిగా మరమ్మత చేసి అభివృద్ధి చేయాలన్నారు.అధికారులు కేవలం కంటి తడుపు చర్యగా మాత్రమే రోడ్ల అభివృద్ధి విషయంలో చర్యలు తీసుకోకుండా అభివృద్ధి నిర్మాణ పనులు చేపట్టాలన్నారు.

## సీఎం గారు గండికోట ప్రాజెక్టుముంపు వాసుల సమస్యలను పరిష్కరించండి

కొండాపురం మేజర్‌న్యూస్: కొన్ని లక్షల మందికి తాగు సాగు నీరు ఇవ్వటానికి మా యొక్క సర్వము అనగా భూములు ఇల్లు బంధాలు అనుబంధాలు కోల్పోయినము ఉపాధి లేక చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నాము అటువంటి మాకు న్యాయం చేయకుండా సంవత్సరాల తరబడి మమ్ములను ఇబ్బంది పెడుతున్నారు గండికోట ప్రాజెక్టులో 22 గ్రామాలు ముంపునకు గురి అయితే ఏ ఒక్క గ్రామానికి కూడా పూర్తిస్థాయిలో న్యాయం జరగలేదు ప్రతి ఒక్క గ్రామంలో అర్హులైన వారు ఉన్నారు వారికి పరిహారం అందక దిక్కుతోచని పరిస్థితుల్లో ఉన్నారు గత ప్రభుత్వ పాలనలో గండికోట ముంపు వాసులను రాత్రికి రాత్రే ప్రాజెక్టులో నీరు నింపి ఇల్లు ఖాళీ చేయించడం జరిగింది పూర్తిస్థాయిలో పునరావాసం కల్పించలేదు తమ ప్రభుత్వం ఎన్నికల్లో వాగ్దానం ఇచ్చిన విధంగా నూరు రోజులలోనే గండికోట ముంపు వాసుల సమస్యలను పరిష్కరిస్తామని చెప్పియున్నారు కానీ 18 నెలలు గడుస్తున్నా కూడా ఇప్పటివరకు ఏ ఒక్క గ్రామానికి కూడా పునరావాసం కల్పించలేదు పునరావాసం కల్పించిన పునరావాస కాలనీలలో ఎటువంటి మౌలిక వసతులు కల్పించలేదు వెంటనే పునరావాస కాలనీలలో మౌలిక వసతులు కల్పించాలని కొండాపురం గ్రామంలో 547మంది ఉంటే వారికి సంబంధించి గత ఏడు సంవత్సరాల నుంచి ఇదిగో అదిగో అని ఆశలు కల్పించి ఇబ్బంది పెడుతున్నారు, పునరావాసం వస్తుంది అని ఎదురు చూసి చూసి ఎంతోమంది చనిపోవడం జరిగింది ఇప్పటికైనా ప్రభుత్వం




స్పందించి వెంటనే ముంపు వాసులకు న్యాయం చేస్తారని లేకుంటే కొండాపురం నూతన బైపాస్ నందు ధర్నా చేపడతామని డిమాండ్ చేయడమైనది కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి మనోహర్ బాబు కౌలు రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వై వి సుదర్శన్ రెడ్డి ఏఐటిసి మండల అధ్యక్షుడు టి సుబ్బారావు రైతు సంఘం మండల అధ్యక్షులు ఎం జయంతు ముస్లిం మైనార్టీ నాయకులు ఎస్ ఖాదర్ బాషా ఏఐవైఎఫ్ నాయకులు దినకర్. ఎల్ కనకరాజు. బి రామసుబ్బయ్య. ఏ. గణేష్, ల్యాబ్ నజీర్ తదితరులు పాల్గొన్నారు

## జనగణనలో కులగణన చేపట్టాలని చేపట్టాలి

### అన్ని వర్గాల ప్రజలకు సామాజిక న్యాయం - ఆత్మగౌరవం సమానంగా దక్కాలి : సిపిఐ పులివెందుల ఏరియా సమితి డిమాండ్

పులివెందుల మేజర్‌న్యూస్: దేశంలో సామాజిక న్యాయం, సమానత్వ సాధన, ఆత్మ గౌరవం కోసం భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) జాతీయ సమితి పిలుపులో భాగంగా రాష్ట్ర జిల్లా పార్టీల ఆదేశానుసారం సిపిఐ పులివెందుల ఏరియా సమితి ఆధ్వర్యంలో స్థానిక ఆర్డీఓ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం అనంతరం ఆర్డీఓ కార్యాలయం డిప్యూటీ తాసిల్దార్ కి వినతి పత్రం సమర్పించడం జరిగింది కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పి చంద్రశేఖర్ సిపిఐ పులివెందుల ఏరియా కార్యదర్శి వెంకట రాములు మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్రమోడీ అధికారంలోకి చేపట్టిన తదుపరి గత 11 ఏళ్ల కాలంలో దళిత, గిరిజన, మైనారిటీ వర్గాలపై దాడులు మితిమీరి పోతున్నాయని దేశంలో మతోన్మాద పాలన సాగుతుందని. అణిచివేత, అంటరానితనం, కుల, మత వివక్షత,హింస పేట్రేగిపోతున్నాయి. ఆర్ఎస్ఎస్, సంఘపరివార్ కనుసన్నలలో భారత రాజ్యాంగ, లౌకిక, ప్రజాస్వామ్య వ్యతిరేక పాలన సాగిస్తున్నారు. రాజ్యాంగం కల్పించిన మానవ హక్కులు సామాజిక న్యాయం, సమానత్వం, సౌభ్రాతృత్వానికి పాతర వేస్తున్నారు. నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో- 2023 నివేదిక ప్రకారం, షెడ్యూల్డ్ కులాల (ఎస్సీ) వారిపై జరిగిన నేరాలకు 57,789 కేసులు, షెడ్యూల్డ్ తెగల (ఎస్టీ) వారిపై జరిగిన నేరాలకు 12,960 కేసులు నమోదవ్వగా, మహిళల పై 4, 48 లక్షల నేరాలు నమోదవ్వడం విచారకరం. ఈ ఘోరాలు ప్రతి ఏటా పెరగడం ఆందోళనకరం. ఇటీవల భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయ్ పై సనాతనవాది దాడికి పాల్పడిన ఘటన ఒక మచ్చుతునక మాత్రమే. మోదీ పాలనలో ఎస్సి, ఎస్టి, మైనారిటీలకు రక్షణ ప్రశ్నార్థకమైంది. అణగారిన వర్గాల హక్కులుహరించబడుతున్నాయి. ప్రశ్నించే వారిపై మతోన్మాదులు దాడులకు, హత్యలకు తెగబడుతున్నారు. గిరిజనుల పొట్టకొట్టేలా, అడవిబిడ్డల హక్కులను




హరించేలా అడవులను, సహజ వనరులను కార్పొరేట్ శక్తులకు దోచిపెట్టేందుకు పాలకులు కుట్రలు, కుయుక్తులు పన్నుతున్నారు. ఈ విధానాలు సమాజానికి, దేశానికి అత్యంత ప్రమాదకరంగా పరిణమించాయని మన రాష్ట్రంలో దాదాపు 143 వెనుకబడిన కులాలున్నాయి. గత స్థానిక సంస్థలలో బిసిలకు కేటాయించిన స్థానాలు తగ్గించడం వలన వేలసంఖ్యలో స్థానిక సంస్థలకు చెందిన పదవులను బిసిలు కోల్పోయారు. తెలంగాణాలో ప్రభుత్వం జనాభా లెక్కల సందర్భంగా కులగణన చేపట్టి, అందుకనుగుణంగా ఎస్సీ, ఎస్టీ, బిసి వర్గాలకు స్థానిక సంస్థలలో సీట్లు కేటాయిస్తూ అసెంబ్లీలో రెండు బిల్లులు ఆమోదించింది. అదే విధంగా మన ఆంధ్రప్రదేశ్లో కూడా జనగణనలో కులగణన చేపట్టి, కులాల ప్రాతిపదికన బిసిలకు స్థానిక సంస్థలలో సీట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో రైతు సంఘం ఏరియా నాయకులు మల్లికార్జున రెడ్డి, యువజన సంఘం నాయకులు నరేంద్ర, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## బండ్లమూడి ఘటనపై ఎస్సీ కమిషన్ దృష్టికి తీసుకెళ్లిన మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి

చింతకొమ్మదిన్నె మేజర్‌న్యూస్ : కడప జిల్లా మాదిగ రిజర్వేషన్ పోరాట సాధన సమితి ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. రాష్ట్ర అధ్యక్షులు బుంగ సంజయ్ మాదిగ, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ టి.యం. రమేష్ మాదిగ ఆదేశాల మేరకు ఏర్పాటు చేసిన ఈ ప్రెస్ మీట్లో, ఇటీవల ప్రకాశం జిల్లా చీమకుర్తి మండలం బండ్లమూడి గ్రామంలో మాదిగలపై జరిగిన దాడిని సమితి తీవ్రంగా ఖండించింది. సమితి రాష్ట్ర అధికార ప్రతినిధి ఎదురూరు బాబు మాట్లాడుతూ బండ్లమూడి గ్రామంలో ఆధిపత్య వర్గాల వారు మాదిగలపై రాడ్లు, కర్రలు, వేటకొడవళ్లతో దాడి చేసి హత్యాయత్నం చేసిన దారుణ ఘటనను వివరించారు. ఈ ఘటనలో మాదిగ ఏసుదాసు కుటుంబ సభ్యులు తీవ్రంగా గాయపడ్డారని, అయినప్పటికీ పోలీసులు హత్యాయత్నం కేసు (109 బి.ఎన్.ఎస్) నమోదు చేయకుండా కాలయాపన చేస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. దాడిలో పాల్గొన్న అగ్రకులాల వారిపై సెక్షన్ 109 బి.ఎన్.ఎస్ కింద కేసు నమోదు చేసి నిందితులను అరెస్టు చేయాలని, అలాగే బాధితులపై అక్రమంగా నమోదు చేసిన ఎఫ్ఐఆర్ నెంబర్ 230/2025 కేసును ఉపసంహరించాలని సమితి డిమాండ్ చేసింది. ఈ ఘటనపై పూర్తి వివరాలు తెలుసుకున్న యం.ఆర్.పి.ఎస్ రాష్ట్ర అధ్యక్షులు బుంగసంజయ్ మాదిగ, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ టి.యం. రమేష్ మాదిగ రెండు రోజుల క్రితం బాధితులను పరామర్శించారు. అనంతరం విషయం రాష్ట్ర ఎస్సీ కమిషన్ ఛైర్మన్ కె.ఎస్. జవహర్ దృష్టికి తీసుకెళ్లగా, ఆయన వెంటనే ప్రకాశం జిల్లా యస్.పీ.కు ఫోన్ చేసి పూర్తి స్థాయి దర్యాప్తు చేసి బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించినట్లు తెలిపారు.ఎదురూరు బాబు మాట్లాడుతూ అగ్రకులాల నిందితులను తక్షణం అరెస్టు చేయకపోతే రాష్ట్ర అధ్యక్షులు, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మార్గదర్శకాల ప్రకారం ప్రకాశం జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడి చేయడానికి సిద్ధంగా ఉన్నామని, మాదిగ ఏసుదాసు కుటుంబానికి న్యాయం జరిగేంతవరకు పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. రాష్ట్ర కమిటీ పిలుపునిస్తే అన్ని కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు కొట్టం సుబ్బారావు, జిల్లా కార్యదర్శి కె. వెంకటసుబ్బయ్య, నగర అధ్యక్షుడు పైయింటి సునీల్ కుమార్, నగర కార్యదర్శి సమగాల రాజు, నగర వర్కింగ్ ప్రెసిడెంట్, పెండ్లిమర్రి మండల అధ్యక్షుడు సుధాకర్ పాల్గొన్నారు.



సూర్య www.suryaa.com
బుధవారం 19 నవంబర్ 2025

# బద్వేలులో నశాముక్త్ భారత్ అభియాన్ ప్రతిజ్ఞ కార్యక్రమం

## మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి



**బద్వేల్ మేజర్‌న్యూస్ :** బద్వేలు పాత మున్సిపల్ కార్యాలయం నందు ఘనంగా నశాముక్త్ భారత్ అభియాన్, ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి మునిసిపల్ అధికారులు, పబ్లిక్ హెల్త్ వర్కర్స్ పాల్గొని మత్తు లేని భారత్ మత్తు లేని బద్వేల్ సంకల్పంతో ప్రత్యేక ప్రతిజ్ఞ చేశారు. ఎప్పటికీ మత్తు పదార్థాలు, డ్రగ్స్ వినియోగించబోమని అదేవిధంగా కుటుంబ సభ్యులు, స్నేహితులు, పరిసర సమాజాన్ని కూడా మత్తు పదార్థాల నుండి దూరంగా ఉండేలా చైతన్యం కలిగిస్తామని వారు సందేశం ఇచ్చారు.బద్వేల్ పట్టణం మత్తు లేని ప్రాంతంగా మార్చేందుకు తమ వంతు కృషి చేస్తామనిదేశాన్ని మత్తు లేని భారతం గా తీర్చిదిద్దేందుకు సక్రమమైన చర్యల్లో భాగస్వాములవుతామని సంకల్పబద్ధంగా ప్రమాణం చేశారు. బద్వేల్ మునిసిపల్ కమీషనర్ మాట్లాడుతూ, యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండి సమాజ నిర్మాణంలో సానుకూల శక్తిగామారాలనిపిలుపునిచ్చారు .విద్యాసంస్థల ద్వారా నిరంతర అవగాహన కార్యక్రమాలు చేపట్టడంతో పాటు, మత్తు పదార్థాల దుష్ప్రభావాలపై ప్రజల్లో చైతన్యం పెంచే కార్యక్రమాలు కొనసాగిస్తామని ఆయన తెలిపారు .

# జీఎస్టీ మినహా ఎగ్జిబిషన్ బకాయిలు చెల్లింపు

## వైసీపీ శ్రేణుల రిలే దీక్షలకు దక్కిన ఫలితం

## దీక్షలకు తాత్కాలిక విరమణ - మాజీ ఎమ్మెల్యే రాచమల్లు



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** వైసీపీ శ్రేణుల రిలే దీక్షలకు ఫలితం దక్కిందని మాజీ ఎమ్మెల్యే, వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి తెలిపారు. మంగళవారం స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద గత 12 రోజులుగా ఎగ్జిబిషన్ బకాయిలు చెల్లించాలని వైసీపీ శ్రేణులు నిర్వహిస్తున్న రిలే దీక్షా శిభిరం వద్ద ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జీఎస్టీ మినహా చెల్లించిన ఎగ్జిబిషన్ బకాయిలను ప్రస్తుత ఎగ్జిబిషన్ గుత్తేదారు చెల్లించారని, దీంతో తమ దీక్షలకు తాత్కాలిక విరమణ ఇస్తున్నామని వివరించారు. గత 12 రోజులుగా నిర్విరామంగా నిరాహార దీక్షలు చేసి మునిసిపల్ ఖాజానాను భర్తీ అయ్యేలా సహకరించిన ప్రతీ ఒక్కరికి ఆయన రెడ్డి పేరు పేరున ధన్యవాదాలు తెలిపారు. ఎగ్జిబిషన్ డబ్బును గుత్తేదారుడు నుంచి ఇప్పటివరకు 55 లక్షల రూపాయలని మున్సిపల్ ఖజానాలో జమ చేయడం జరిగిందని, ఇంకా జీఎస్టీ కి సంబంధించిన సుమారు 34 లక్షల డబ్బును గుత్తేదారుడు చెల్లించిన సందర్భంగా, తాత్కాలికంగా దీక్షలకు విరామం ప్రకటిస్తున్నామని, మిగిలిన ప్రజల డబ్బు కట్టేవరకు కోర్టు ద్వారా పోరాటం చేస్తామని అవసరమైతే ప్రొద్దుటూరు వై.యస్.ఆర్.సి.పి తరపున మళ్లీ శాంతియుత వాతారణంలో నిరాహార దీక్షలకు పూనుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ జిల్లా ఉపాధ్యక్షులు పోరెడ్డి నరసింహారెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ భీమునిపల్లె లక్ష్మిదేవి, వైస్ ఛైర్మన్ సి.ఎస్. ఖాజామోహిద్దీన్, కౌన్సిలర్లు సరోజమ్మ, ద్వార్శల భారతి, జయంతి, గుర్రం లావణ్య, రాగుల శాంతి, మన్నె సత్యం, అనిల్, నాయకులు బీమునిపల్లె నాగరాజు, గంజికుంట ఆంజనేయులు, గజ్జల కళావతి, రాయపురెడ్డి, జంగమయ్య తదితరులు పాల్గొన్నారు.

# భూసార పరీక్షలపై అవగాహన కార్యక్రమం : వ్యవసాయ అధికారిణులు సాయి జ్యోతి, విజయ భారతి




**గోపవరం మేజర్‌న్యూస్ :** భూసార పరీక్షలు (మట్టి నమూనా లు)సేకరణ పై విద్యార్థులకు అవ గాహన కార్యక్రమంని యస్ టి యల్ వ్యవసాయ అధికారిణులు డి.సాయి జ్యోతి, వై యస్ విజయ భారతి ఆధ్వర్యంలో నిర్వహించారు. గోపవరం మండలం లోని గల బాలికల గురుకుల పాఠశాల నందు వ్యవసాయ శాఖ వారు భూ సార పరీక్షా కేంద్రం కడప నుండి వచ్చిన వ్యవసాయ అధికారిణిలు డి. సాయి జ్యోతి మరియు వై యస్ విజయ భారతి లు కలసి మండల వ్యవసాయ అధికారి విజయరావు ఆధ్వర్యంలో విద్యార్థులకు భూసార పరీక్ష చేసే విధానం,మట్టి నమూనాలు సేకరణ గురించి భూసారపరీక్ష ప్రాముఖ్యత గురించి అవగాహన కార్యక్రమము నిర్వహించారు.ఈ కార్యక్రమంలో యస్ టి యల్ కడప, ఏవో సాయి జ్యోతి మాట్లాడుతూ ఉన్నతాధికారుల ఆదేశాల ప్రకారం , ప్రతి విద్యార్థికి భూసార పరీక్షలు చేసే విధానం పైన, వాటి వలన కలిగే ప్రయోజనం గురించి, మట్టి నమూనాలు తీసే సమయంలో పాటించవలసిన మెళకువలు ను విద్యార్థులకు క్షుణ్ణంగా వివరించారు.ప్రతి విద్యార్థి భూసార పరీక్షల గురించి అవగాహన పొంది గ్రామాల్లో ఉన్న రైతులకు భూసార పరీక్ష ల వలన కలిగే ప్రయోజనాల గురించి ప్రతి రైతుకు వివరించాలి అన్నారు.తదుపరి విద్యార్థులకు ప్రయోగాత్మక ముగా మట్టి సేకరించిన తరవాత ఏ విధముగా మట్టిని ఎంపిక చేసుకోవాలి, తదుపరి నమునాలు ల్యాబ్ కు పంపే సమయంలో రైతుకు సంబంధించి మట్టి నమూనాలు సేకరణ పత్రం లో రాయవలసిన విషయాలను క్షుణ్ణంగా వారికి వివరించినట్లు తెలిపారు. ల్యాబ్ కు పంపే సమయంలో పాటించవలసిన మెళకువలు ను వివరించారు. ఈ కార్యక్రమంలో యస్ టి యల్ ఏవో విజయ భారతి మాట్లాడుతూ విద్యార్థులు తప్పనిసరిగా భూసార పరీక్షల వలన కలిగే ప్రయోజనం తెలుసుకొని మీ పరిసర ప్రాంతాల్లో ఉన్న రైతులకు పూర్తి అవగాహన కల్పించాలి అన్నారు.భూసార పరీక్షలు చేయడం వలన భూమిలో ఏయే పోషకాలు ఎంత మేరకు ఉన్నాయో తెలుస్తుంది అన్నారు.భూసార పరీక్షా పత్రం లో ఉన్న అంశాలను విద్యార్థులకు అవగాహన కలిగే విధంగా వివరించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి విజయ రావు మాట్లాడుతూ మనిషి ఆరోగ్యం బాగా లేనప్పుడు రక్త పరీక్ష ఏ విధముగా చేసుకుంటామో అలాగే భూమిలో సారవంతం ఏ మేరకు ఉంది అని తెలుసుకొనుటకు భూసార పరీక్ష తప్పనిసరి గా ప్రతి రైతు చేయించుకోవాలి అన్నారు.భూసార పరీక్షలు చేసుకున్న తర్వాత ఫలితాలను అనుసరించి ఆ మేరకు ఎరువులు వాడుకుంటే తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు సాధించి ఎక్కువ ఆదాయం పొందవచ్చును అన్నారు .ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మరియు ఏఈఓ ఓబయ్య, విఏఏ సుప్రియ విద్యార్థులు పాల్గొన్నారు.

# సర్వే నెంబర్ 234లో నివాస పట్టాల లబ్ధిదారులు ఎమ్మార్వో కార్యాలయంలో అందజేయాలి

## మండల రెవెన్యూ అధికారి త్రిభువన్ రెడ్డి

గోపవరం మేజర్‌న్యూస్ : గోపవరం మండలం గ్రామ రెవెన్యూ పొలం సర్వేనెంబర్ 234 లో ఇంటి నివాస పత్రాలు పొందిన లబ్ధిదారులు ఈనెల 27 28 29 తేదీలలో రెవెన్యూ కార్యాలయంలో ప్రత్యేకముగా కౌంటర్లు ఏర్పాటు చేసినామని నివాస పత్రాలు పట్టాలు పొందిన లబ్ధిదారులు రెవెన్యూ ఇన్స్పెక్టర్ అందజేయాలని మండల రెవెన్యూ అధికారి త్రిభువన్ రెడ్డి తెలిపారు. నివాస పత్రాలు పొందిన ప్రతి ఒక్కరు కచ్చితంగా ఆయా తేదీలలో అందజేయాలని అలా అందజేయని పక్షంలో నివాస పట్టాలు లేవని భావించిప్రభుత్వ భూమిగా పరిగణి లోకి తీసుకొని ఇల్లు లేని పేద ప్రజలకు ఇంటి నివాస పత్రాలు మంజూరు చేస్తామని ఆయన తెలిపారు.


ప్రకటన

గోపవరం మండలం
తేది: 15-11-2025

గోపవరం రెవిన్యూ గ్రామ పొలం సర్వేనెంబర్ 234 యందు ఇంటి నివేశస్థల పట్టాలు కలిగిన వ్యక్తులు సదురు పట్టాలను 2025 సం॥ నవంబర్ నెల 27,28 మరియు 29 తేదీలలో తహశీల్దారు వారి కార్యాలయం నందు ఏర్పాటు చేయబడిన ప్రత్యేక కౌంటర్ నందు మండల రెవిన్యూ ఇన్స్పెక్టర్ వారికి సమర్పించవలసినదిగా ఆదేశించడమైనది. లేనిచో ఇంటి నివేశస్థల పట్టాలులేనట్లుగా భావించి ప్రభుత్వ నియమ నిబంధనల మేరకు ఇళ్ళులేని పేదలకు ఇంటి స్థలములను కేటాయించబడునని తెలియజేయడమైనది.

తహశీల్దారు
గోపవరం మండలం



# అగస్త్యేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక హెూమాలు



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** స్థానిక శ్రీ అగస్త్యేశ్వర స్వామి దేవస్థానంలో మాస శివరాత్రి సందర్భంగా ఆలయ ఈ.ఓ, సహాయ కమిషనర్ జే.వెంకట సుబ్బయ్య, ఆలయ చైర్మన్ వంగల నారాయణ రెడ్డి, పాలక మండలి సభ్యుల ఆధ్వర్యంలో మంగళవారం హెూమాలు నిర్వహించారు. ముందుగా ప్రాతః కాలం నుండి స్వామివారికి రుద్రాభిషేకాలు, అమ్మవారికి కుంకుమార్చనలు, గోపూజ, గణపతి, నవగ్రహ, ఉపగ్రహ, ఉప దేవత రుద్ర హెూమాలు, సాయంత్రం స్వామీ అమ్మవార్ల ఆర్జిత కల్యాణ కార్యక్రమం అర్చక స్వాముల బృందంతో శాస్త్రోక్తంగా నిర్వహించారు.

# కోమన్నుతలలో ఈ పంట నమోదు జాబితా తనిఖీ



**లింగాల మేజర్‌న్యూస్:** లింగాల మండలం లోని కోమన్నుతలలో రైతు సేవ కేంద్రాలలో ఖరీఫ్ 2025 ఈ పంట నమోదు జాబితాను సామాజిక తనిఖీ మరియు గ్రామ సభలను మంగళవారం రైతు సేవ కేంద్రాలలో జరపడం జరిగిందని అందులో భాగంగా కోమన్నుతల జరగుతున్న ఈ పంట నమోదు జాబితా, గ్రామ సభలో మండల వ్యవసాయధికారి రమేష్ పాల్గొన్నారు.ఈ సందర్బంగా వ్యవసాయ అధికారి రమేష్ మాట్లాడుతూ మండలం లోని ప్రతి రైతు సేవ కేంద్రం పరిధిలో ఈ పంట నమోదు ఖరీఫ్ 2025 కి సంబందించి పూర్తి అయినది అని, సామాజిక తనిఖీ కోసం ఈ పంట అర్హుల జాబితాను కోమన్నుతల రైతు సేవ కేంద్రం వద్ద ప్రదర్శిస్తునామాని ఈ జాబితాల పై రైతుల నుంచి అభ్యంతరాల స్వీకరణ కోసం రైతు సేవ కేంద్రాలలో గ్రామ సభను నిర్వహిస్తునామాని ఆయన తెలిపారు. ఈ పంట నమోదు చేసుకున్న ప్రతి రైతు వారి వివరాలు అనగా రైతుల పేర్లు ,సర్వే నెంబర్లను,విస్తీర్ణం,పంట సాగు పద్ధతి తదితర వివరాలు నమోదులో ఎక్కడైనా పొరపాటు జరిగి ఉంటే వాటిని సరిచేసుకోవాలని,అభ్యంతరాలు ఏవైనా ఉంటే వ్రాత పూర్వకంగా తెలియ చేయాలని ఆయన రైతులకు తెలిపారు. వాటిలో ఏమైనా అభ్యంతరాలను సరిచూసి పరిష్కరిస్తామని ఆయన తెలియచేసారు. అభ్యంతరాలను పరిష్కరించిన అనంతరం తుది జాబితాను రైతు సేవ కేంద్రాలలో ప్రదర్శిస్తామని అని తెలిపారు. ఖరీఫ్ 2025 కు సంబంధించి ఈ పంట నమోదు గ్రామ వ్యవసాయ సహాయకులు ,గ్రామ రెవెన్యూ అధికారులు, ధృవీకరణ పూర్తిఅయినది. తుది జాబితా ఆధారంగానే పంట నష్ట పరిహారం, పంటల భీమా మరియు సున్నా వడ్డీ పంట రుణాలు వంటి వాటికీ అర్హత పొందుతారని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయకులు ఏ ఈ ఓ,హరి శిల్ప, వీఆర్వో మనోజ్, విర్ఏ, వెంకటేష్, జయలక్ష్మి, ఐసిఆర్‌టిలు, హరిత, నాగేంద్రమ్మ, శోభ, గ్రామ రైతులు పాల్గొన్నారు.

# మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంత్యక్రియలు

**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** స్థానిక గవర్నమెంట్ హాస్పిటల్ లో గుర్తుతెలియని యాచకుడు మరణించగా అంతిమ సంస్కరణలు చేయడానికి బందువులు ఎవరు రాకపోవడంతో హాస్పిటల్ సిబ్బంది ఫోన్ ద్వారా మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ టౌన్ ప్రెసిడెంట్ సుబహాన్ ను సంప్రదించగా వారు వెంటనే స్పందించి మంగళవారం హిందూ స్మశాన వాటికలో హిందూ సంప్రదాయం ప్రకారంగా అంతిమ సంస్కరణలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ చైర్మన్ మోరే లక్ష్మణ్ రావు, సభ్యులు అహమ్మద్ హుస్సేన్, వైస్ ప్రెసిడెంట్ మునీంద్రా, కృప ఆగ్ని షారూన్ ట్రస్ట్ సభ్యులు మైఖేల్ బాబు, కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# ‘పొలం పిలుస్తుంది’ కార్యక్రమం



**ఖాజీపేట, మేజర్‌న్యూస్:** ఖాజీపేట మండలంలోని రావులపల్లె, దుంపలగట్టు గ్రామాలలో మంగళవారం ‘పొలం పిలుస్తుంది’ కార్యక్రమాన్ని మండల వ్యవసాయ అధికారి ఎం. నాగార్జున నేతృత్వంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ, ఉద్యాన, ప్రకృతి వ్యవసాయ విధానాలపై నిపుణులు రైతులకు మెళుకువలు, సూచనలు అందించారు.ఉద్యాన శాఖలో అమలు చేస్తున్న ఎమ్ ఐ డి హెచ్, ఎన్.బి.ఎం, ఐ పి హెచ్ ఎం, ఏపిఎంఐపి పథకాలపై గ్రామ ఉద్యాన సహాయకులు రైతులకు అవగాహన కల్పించారు. పుల్లూరు రైతు సేవా కేంద్రంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్టు మండల వ్యవసాయ అధికారిణి నాగార్జున తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు,గ్రామ ఉద్యాన అధికారి, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

# మత్తుతో భవిష్యత్తు అంధకారం




**కడప క్రైమ్, మేజర్‌న్యూస్:** నషా ముక్త్ భారత్ అభియాన్ ‘ ప్రారంభించి 5 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా, డిసబిలిటీ ఏడి కృష్ణ కిషోర్ ఆధ్వర్యంలో కడప నగరంలోని ఉక్కాయపల్లి సాయి కృప నర్సింగ్ కాలేజ్ లో మంగళవారం నర్సింగ్ విద్యార్థులకు మత్తు పదార్థాల వల్ల కలిగే దుష్పరిణామాలు, ఆరోగ్య సమస్యలు గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మత్తు పదార్థాల వల్ల విద్యార్థుల భవిష్యత్తు అంధకారంలోకి పోతుందని వాటి వల్ల అనారోగ్య సమస్యలతో పాటు జీవితం దశాదిశ లేకుండా పోతుందని తెలిపారు. మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా వారిచేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ శ్రీవిద్య , అధ్యాపకులు మరియు విద్యార్థులు , నార్కోటిక్ సెల్ మల్లయ్య , ఈగల్ సిబ్బంది అయ్యుబ్ ఖాన్, గురు శేఖర్ పాల్గొన్నారు.

# అన్నలూరులో స్వచ్ఛభారత్ అభియాన్ కార్యక్రమం




**మైదుకూరు, మేజర్‌న్యూస్ :** మైదుకూరు మండలం అన్నలూరు గ్రామం నందు మంగళవారం శ్రీ వెంకటేశ్వర వ్యవసాయ కళాశాల తిరుపతి నుండి వచ్చిన బిఎస్సి (హాన్స్)అగ్రికల్చర్ నాలుగవ సంవత్సరం చదువుతున్న 20 మంది విద్యార్థి, విద్యార్థినులు జాతీయ సేవా పథకం రెండవ రోజు కార్యక్రమంగా స్వచ్ఛభారత్ అభియాన్ కార్యక్రమం చేపట్టారు. ఇందులో భాగంగా ఊరిలోని పరిసరాలను గమనిస్తూ రైతు సేవ కేంద్రం మరియు సచివాలయం ప్రాంగణం వద్ద పర్యావరణ పరిశుభ్రతను చేపట్టారు. ఇందులో భాగంగా కలుపు మొక్కలను ప్లాస్టిక్ పదార్థాలను మరియు రోడ్లను శుభ్రపరిచారు. ఈ కార్యక్రమంలో జాతీయ సేవా పథకం ప్రోగ్రాం ఆఫీసర్ అయిన డాక్టర్ కె. జ్యోత్స్న మరియు ఆర్ ఏ డబ్ల్యూయు ఈ పి అసోసియేట్ డీన్ రిప్రజెంటేటివ్ అయిన డాక్టర్ ఎన్.వాణి మరియు అన్నలూరు గ్రామ సర్పంచ్ శ్రీనివాసులు రెడ్డి పాల్గొన్నారు.

# బాల్యం నుండే క్రీడల్లో పాల్గొనడం వల్ల శారీరక మానసిక వికాసం కలుగుతుందని..!

## మునిసిపల్ కమిషనర్ నరసింహారెడ్డి



బి కోడూరు, మేజర్‌న్యూస్ : బాల్యం నుండే క్రీడల్లో పాల్గొనడం వల్ల శారీరక మానసిక వికాసం కలుగుతుందనిఅని మునిసిపల్ కమిషనర్ నరసింహారెడ్డి తెలిపారు.నారాయణ పాఠశాల లో ఎన్ పి ఎల్ బద్వేల్ స్థానిక తెలుగు గంగా కాలనీలో ఉండే నారాయణ ఒలంపియాడ్ స్కూల్ నందు నారాయణ ఈ కిడ్స్ విభాగం నందు ఎన్ పి ఎల్ నారాయణ ప్రీమియర్ లీగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులు క్రీడా దుస్తులు ధరించి వివిధ విభాగాలలో నిర్వహించిన క్రీడా పోటీల్లో ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతి దులుగా బద్వేల్ మున్సిపల్ కమిషనర్ వివి నరసింహారెడ్డి ,పాఠశాల ఎ జి యం శ్రీనివాసులు పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి శాంతికి చిహ్నమైన పావురాలను స్వేచ్ఛగా గాలిలోకి ఎగురవేశారు. క్రీడా పోటీలకు ప్రారంభానికి గుర్తుగా కాగడాను వెలిగించారు. పోటీల్లో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు పతకాలు, సర్టిఫికెట్స్ ఇచ్చారు. ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం వలన విద్యార్థుల్లో క్రీడా స్ఫూర్తి పెరుగుతుందని మున్సిపల్ కమిషనర్తెలియజేశారు. పాఠశాల ఎ జి యం శ్రీనివాసులు మాట్లాడుతూ విద్యార్థులు బాల్యం నుండే క్రీడల్లో పాల్గొనడం వల్ల శారీరక మానసిక వికాసం కలుగుతుందని తద్వారా విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వివి నరసింహారెడ్డి, పాఠశాల ఏజీఎం శ్రీనివాసులు, కోఆర్డినేటర్లు వినోద్, ఇందిరా, స్వాతి, అకాడమిక్ డీన్ శ్రీకాంత్ రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ రఘురామిరెడ్డి, రాజేశ్వరి, భారతి, ఏ ఓ శ్రీనివాసులు, విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# స్వాతి నక్షత్రం సందర్భంగా విశేష పూజలు



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** శ్రీ మహా విష్ణువు అవతారాలలో ఒక్కటైన నరసింహ స్వామి వారి జన్మ నక్షత్రమైన స్వాతి నక్షత్రం సందర్భంగా మంగళవారం విశేష పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని సినీ హబ్ సమీపంలోని శ్రీ మహాలక్ష్మీ సమేత నృసింహ స్వామి వారి ఆలయంలో, స్థానిక వైఎంఆర్ కాలనీలోని సత్యనారాయణ స్వామి వారి దేవస్థాన సముదాయంలోని శ్రీ సుదర్శన యోగా నరసింహ స్వామి వారికి, మండలంలోని మహాలక్ష్మీ సమేత నరసింహ స్వామి వారికి విశేష అభిషేకం, అర్చన, అలంకరణ, హారతులు నిర్వహించారు. పాల్గొన్న భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

# లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకున్న కడప డిసిసిబి చైర్మన్ మంచూరు



**అట్లూరు, మేజర్‌న్యూస్:** అట్లూరు మండలం కుంభగిరి క్రాస్ రోడ్డులో వెలసిన శ్రీలక్ష్మీ నరసింహ స్వామి దేవాలయాన్ని మంగళవారం కడప డిసిసిబి చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి దర్శించుకున్నారు ఆయనకు ఆలయ అర్చకులు స్వాగతం పలికి వేదా శీర్వచనం చేసి అనంతరం పూలమాలతో తీర్థప్రసాదాలను అందజేశారు మంగళవారము స్వామి వారి జన్మదినం మూలా నక్షత్రం సందర్భంగా ఆలయం లో ప్రత్యేక అభిషేకాలు పూజా కార్యక్రమాలు ఆలయ ధర్మకర్త జెసిబి సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు.

# అయ్యప్ప స్వాములకు బిక్ష ఏర్పాటు చేసిన బివిఎస్ ట్రాన్స్పోర్ట్ అధినేత బి.వి.సుబ్బారెడ్డి



పులివెందుల మేజర్‌న్యూస్: పులివెందుల పట్టణంలోని అయ్యప్ప స్వాములకు బివిఎస్ఆర్ ట్రాన్స్పోర్ట్ అధినేత బివి సుబ్బారెడ్డి అల్పాహార విందు ఏర్పాటు చేశారు. కార్తీకమాసాలు ముగింపు సందర్భంగా సుమారు వేలాది మంది అయ్యప్ప భక్తులతో పాటు శివాలయానికి వచ్చిన భక్తులు కూడా అల్పాహార విందు శివాలయానికి వచ్చిన భక్తులకు కూడా అల్పాహార విందు ఏర్పాటు చేశారు. శివాలయంలోని అయ్యప్ప స్వామి గుడి వద్ద గురుస్వామి శివారెడ్డి ఆధ్వర్యంలో బీవీ సుబ్బారెడ్డిని శాలువాతో సత్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఏడాది అయ్యప్ప స్వాములకు భిక్ష ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు.

# ఏపి పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలాను కలిసిన ప్రొద్దుటూరు కాంగ్రెస్ ఇన్‌చార్జ్ ఇర్ఫాన్ బాషా



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** విజయవాడలోని పార్టీ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలారెడ్డిని ప్రొద్దుటూరు నియోజ కవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ ఇర్ఫాన్ బాషా మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ప్రొద్దుటూరు నియోజకవర్గానికి సంబంధించి న పలు కీలక అంశాలపై ఇద్దరూ సుదీర్ఘంగా చర్చించారు. తాజా రాజకీయ పరిస్థితులు, నియోజకవర్గంలో చేపట్టిన కార్యక్రమాలు, కొనసాగుతున్న కార్యాచరణ, భవిష్యత్తు ప్రణాళికలు తదితర విషయాలు సమావేశంలో చర్చకు వచ్చాయి. ఈ భేటీలో షర్మిలా రెడ్డి కీలక సూచనలు అందించారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి, వారి సమస్యలపై గళం విప్పాలని, కాంగ్రెస్ పార్టీని మరింత బలపర్చే దిశగా కృషి చేయాలని ఇర్ఫాన్ బాషాకు సూచించారు.

# ఆదిరెడ్డిపల్లె, తిప్పిరెడ్డిపల్లె గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం



**మైదుకూరు, మేజర్‌న్యూస్ :** మైదుకూరు మండలంలోని ఆదిరెడ్డిపల్లి మరియు తిప్పిరెడ్డి పల్లె గ్రామాలలో మండల వ్యవసాయ అధికారి ఇ.బాల గంగాధర్ రెడ్డి అధ్యక్షతన రబీ పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వరి పంటలో ఉన్న సమస్యలు మరియు ఆ గ్రామాల్లో సాగు చేసిన పంటల స్థితిగతుల గురించి రైతులతో చర్చించడం జరిగింది. అలాగే ప్రభుత్వం ద్వారా వచ్చే అన్నదాత సుఖీభవ మరియు పీఎం కిసాన్ పథకాల గురించి అర్హులు మరియు అనర్హులు ఎలా అవుతారు అనే దాని గురించి రైతులకు వివరించడం జరిగింది. అనంతరం సెరికల్చర్ అధికారి గుర్రప్ప మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి వచ్చే సబ్సిడీల గురించి. పట్టుపురుగుల పెంపకం ద్వారా కలిగే ఉపయోగాల గురించి రైతులకు క్లుప్తంగా వివరించడం జరిగింది. అనంతరం ఏవో ఆధ్వర్యంలో పంట పొలాలను సందర్శించి వాటిలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి రైతులకు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమములో వ్యవసాయ శాఖ సిబ్బంది, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది మరియు ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## వృత్తిలో క్రమశిక్షణ,పనిలో సేవా గుణానికి మారుపేరు సిఐ శ్రీనివాసులు

### అభినందించిన హ్యూమన్ రైట్స్ సభ్యులు



పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్: పోరుమామిళ్లలో సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా గత 15 నెలలుగా ప్రజా భద్రత, శాంతిభద్రత పరిరక్షణ, నేరాల పట్ల నియంత్రణ భా వం, గ్రామీణ ప్రజల్లో చ ట్టంపై అవగాహన కల్పించ డంలో విశేష సేవలు అం దించిన సర్కిల్ ఇన్స్పెక్టర్ డి. శ్రీనివాసులు తాజా బదిలీల్లో రైల్వే కోడూరు కు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా ఆల్ ఇండియా హ్యూమన్ రైట్స్ చీఫ్ గం గన్న, సెక్రటరీ బి. ఫణి రావులు సి.ఐ నివాసం వద్ద మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ “శాంతి భద్రతల ప ట్ల ఆయన చూపిన కఠిన వైఖరితో పాటు ప్రజలతో అనుబంధాన్ని కొనసాగిస్తూ సమస్యల పరిష్కారంలో మానవీయ విలువలను ప్రదర్శించారు. అధికారంలో క్రమశిక్షణను, సేవలో మానవత్వాన్ని కలిపిన అరుదైన పోలీసు అధికారి. ఇలాంటి సేవా భావం ఉన్న అధికారులు సమాజానికి ఆదర్శప్రాయులు” అని ప్రశంసించారు.“నేర నియంత్రణ, సమస్య చిన్నదైనా పెద్దదైనా ఆయనే స్వయం గా స్పందించి పరిష్కారం చూపే నాయకత్వం ఉండేది. ఎప్పటికీ మర్చిపోలేని అధికారిగా గుర్తుండిపోతారు” అని అభినందించారు.

## 20న, గురువారం దివ్యాంగులైన విద్యార్థులకు సహాయ పరికరాల స్క్రీనింగ్ శిబిరం



పులివెందుల, మేజర్‌న్యూస్: భారత ప్రభుత్వ కృత్రిమఅవయవాలు తయారీ సంస్థ(అలింకో) వారి సహకారంతో సమగ్ర శిక్ష, సహిత విద్యావిభాగం ఆధ్వ ర్యంలో ఈనెల 20వ తేదీ, గురువారం ఉదయం 9 గంటలకు పులివెందుల పట్టణం పాత బస్టాండ్ దగ్గర ఉన్న సత్రం బడి నందు పులివెందుల నియోజ కవర్గంలోని వివిధ మండలాల పరిధిలోని విద్యార్థులకు సహాయ పరికరాల స్క్రీనింగ్ శిబిరం ఏర్పాటు చేసినట్లు వికలాంగుల నెట్ వర్క్ అధ్యక్షులు డాక్టర్ ఇరికిరెడ్డి రఘునాథరెడ్డి తెలిపారు. 18 సంవత్సరాలలోపు వయసు ఉన్న చూ పు, మాట, వినికిడిలోపం, శారీరక, మానసిక వైకల్యం గల దివ్యాంగులైన విద్యార్థులకు ఈ మెడికల్ క్యాంపులో అలింకో డాక్టర్లచే పరీక్షలు నిర్వహించి, అవసరమైన వికలాంగులకు ట్రైసైకిళ్లు, వీల్ చైర్లు, బ్యాటరీ సైకిళ్లు, చంక కర్రలు, చేతికర్రలు, రోలేటర్లు, వాకర్లు, బధిరులకు చెవిటిమిషన్లు, అంధుల చేతికర్రలు, మానసిక వికలాంగులకు ఎం.ఆర్ కిట్స్ మొదలగు సహాయ ఉప కరణాలు అందించేందుకు వైద్యబృందంచే వికలాంగులకు స్క్రీనింగ్ నిర్వహించి, లబ్ధిదారులను ఎంపిక చేస్తారు. అనంతరం అర్హులైన వికలాంగులకు మరొక రోజు క్యాంపు నిర్వహించి సహాయ పరికరాలు పంపిణీ చేస్తారు. ఈ మెడికల్ క్యాంపులో సహాయపరికరాలు అవసరమైనవారు తమ సదరం మెడికల్ సర్టిఫికెట్, ఆధార్, రేషన్ కార్డులు, యుడిఐడికార్డు, జిరాక్స్ కాపీలతో, రెండు వైకల్య ఫోటోలతో గురువారం సత్రంబడిలో హాజరు కావలెనని, మరిన్ని వివరాలకు 9247339815 నెంబరులో సంప్రదించాలని తెలిపారు.

## రైతులతో ముఖాముఖి - నేడు సీఎం చంద్రబాబు

### పెండ్లిమర్రి నుంచి - అన్నదాత సుఖీభవ నిధులు విడుదల

### ప్రజల కోసం - ఎల్లటూరు ప్రజా వేదికకు సీఎం చంద్రబాబు

### ప్రజలకు పిలుపుతో - ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి



కమలాపురం మేజర్‌న్యూస్: నియోజకవర్గం లోని పెండ్లిమర్రి మండల పర్యటనకు నేడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పర్యట నను జయప్రదం చేయాలని టిడిపి నాయకు లు, కార్యకర్తలకు ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి పిలుపునిచ్చారు, మంగళవారం కమలాపురం పార్టీ కార్యాలయంలో ఆరు మండలాల నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించిన ఆయన, ముఖ్యమంత్రి రైతుల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకునేందుకు వస్తుం డటం నియోజకవర్గానికి గర్వకారణమని పేర్కొన్నారు, పుట్టపర్తి నుంచి నేరుగా ఎల్లటూరులోని హెలిప్యాడ్‌కు చేరుకుని ముఖ్యమంత్రి, అక్కడ నుంచి మన గ్రోమోర్ కేంద్రం, ఎరువుల దుకాణాన్ని సందర్శించి రైతులతో మాట్లాడను న్నారు, అనంతరం పెండ్లిమర్రి ప్రజావేదిక వద్ద పీఎం కిసాన్-అన్నదాత సుఖీ భవ పథకం రెండో విడత నిధులను విడుదల చేస్తారు అన్నారు, ఈ విడతలో రాష్ట్ర వ్యాప్తంగా 46.85 లక్షల మంది రైతుల ఖాతాల్లోకి రూ.3,135 కోట్లు జమ కానున్నాయి అని తెలిపారు, తరువాత చిన్నదాసరిపల్లె పంట పొలాలకు ట్రాక్టర్‌లో వెళ్లి రైతులతో ముఖాముఖి జరిపి సీఎం చంద్రబాబు వారి కష్టసు ఖాలు, సమస్యలను తెలుసుకుని పరిష్కార చర్యల కోసం సూచనలు ఇవ్వను న్నారు, సాయంత్రం ఎల్లటూరులో భారీ ప్రజాసభ నిర్వహించనున్నట్లు తెలిపా రు, రైతులు, ప్రజలు, టిడిపి నాయకులు, కార్యకర్తలు హాజరై పర్యటనను విజ యవంతం చేయాలని పిలుపునిచ్చారు, ఈ సమావేశంలో ఖాదర్ బాషా, జం పాల నరసింహారెడ్డి, రాఘవరెడ్డి, లేబాక నాగేశ్వర్ రెడ్డి, కంకర సుబ్బారెడ్డి, దివాకర్ రెడ్డి తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

## ఎస్‌టియు రాష్ట్ర కౌన్సిలర్ పుల్లయ్య సన్మానించిన ఉపాధ్యాయ బృందం



పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్: కడప జిల్లా ఎస్‌టియు-79వ కౌన్సిల్ సమావేశంలో రాష్ట్ర కౌన్సిలర్‌గా ఎన్నికైన పుల్లయ్యను పోరుమామిళ్ల మండలం జడ్.పి.హెచ్.ఎస్ సిద్దవరం పాఠశాల ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయులు వెంగళ్ రెడ్డి మరియు ఉపాధ్యాయ బృందం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గంగయ్య మాట్లాడుతూ పుల్లయ్య ఎల్లప్పుడూ ఉపాధ్యాయులకు అందుబాటులో ఉండి, ఉపాధ్యాయుల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కారం చేయడంలో ముందు ఉంటూ ఎస్‌టియు, ఫ్యాప్టో సంఘాలు పిలుపు నిచ్చే ధర్నా మరియు నిరసన కార్యక్రమాలు ఎక్కడ జరిగినా తను పాల్గొనడమే కాకుండా ఇతరులను కూడా పాల్గొనేలా చేస్తూ ఈ ప్రాంతంలో అందరికీ చేరువలో ఉండే వ్యక్తి రాష్ట్ర కౌన్సిలర్‌గా ఎన్నిక కావడం హర్షించదగ్గ విషయమన్నారు. అనంతరం సన్మాన గ్రహీత కె. పుల్లయ్య మాట్లాడుతూ నా మీద నమ్మకంతో నన్ను రాష్ట్ర కౌన్సిలర్ గా ఎన్నుకునేందుకు సహకరించిన పోరుమామిళ్ల మండల ఎస్‌టియు-కార్యవర్గ సభ్యులు, రీజియన్ నాయకులు, జిల్లా, రాష్ట్ర నాయకులకు ధన్యవాదాలు తెలియజేస్తూ, ఈ ప్రాంతంలో ఏ ఉపాధ్యాయునికైనా వృత్తిపరమైన ఏ సమస్యలు ఉన్నా మా దృష్టికి తెచ్చిన యెడల జిల్లా మరియు రాష్ట్ర నాయకత్వం సహకారం తీసుకొని సమస్యలను పరిష్కరించేందుకు తన శక్తి మేర కృషి చేసి సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇస్తూ,నన్ను సన్మానించి అభినందించిన పాఠశాల ఉపాధ్యాయ బృందానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సుబ్బారెడ్డి, హరినాథరెడ్డి, శ్రీమతి సుమలత, చంద్రశేఖర్,చంద్ర కుమార్, శ్రీమతి ఓబులమ్మ, రామకృష్ణ, రవీంద్ర బాబు తదితరులు పాల్గొన్నారు.

## కుష్టు వ్యాధికి భయపడవలసిన అవసరం లేదు

### ప్రథమ దశలోనే నివారించవచ్చు..! తొట్టిగారి పల్లె వైద్యాధికారి రాజేష్ కుమార్



బి కోడూర్, మేజర్‌న్యూస్ : కుష్టి వ్యాధిపై భయపడవలసిన అవసరం లేదని తొట్టిగారిపల్లె వైద్యాధికారి రాజేష్ కుమార్ అన్నారు. మండలంలోని గాండ్ల తిమ్మాయ పల్లెలో మంగళవారం జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలన కార్యక్రమం, లార్వా, ఫీవర్ ,ఇంటింటి సర్వే జరిగింది. ప్రతి ఇంటిని దర్శించి ప్రజలకు వ్యాధుల పట్ల అవగాహన తీసుకోవలసిన జాగ్రత్తలు, లార్వాను పూర్తిగా నివారించడం, దోమలు పుట్టకుండా, కుట్టకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను గురించి వైద్య సిబ్బంది వివరించడం జరిగింది. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ, రాగి మచ్చలు కలిగి స్పర్శ లేకుండా ఉన్నట్లయితే కుష్టి వ్యాధి అన్నారు. మచ్చలు స్పర్శ ఉన్నట్లయితే భయపడవలసిన అవసరం లేదన్నారు. ఈ సర్వే ఈనెల 17వ తేదీన ప్రారంభమైందని, 30వ తేదీతో ముగుస్తుంది అన్నారు. మచ్చలపై ప్రతి ఇంటిని దర్శించి ,వివరాలను ఇంటిపై రాయడం జరుగుతుందన్నారు. మండలంలో జ్వరాలు రాకుండా చర్యలు తీసుకుంటామన్నారు. అవసరమైన చోట మెడికల్ క్యాంపులు నిర్వహిస్తున్నామన్నారు. మండలంలో ప్రతి ఇంటిని సిబ్బంది సర్వే చేయునట్లు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రతి ఒక్కరూ సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ వెంకటమ్మ, హెల్త్ అసిస్టెంట్ వీరి జనార్ధన్ రావు, సిహెచ్ఓ హర్షిత, ఏఎన్ఎంలు వాణి, మహాలక్ష్మి లు, ఆశాలు పాల్గొన్నారు.

## చంద్రబాబు పర్యటన వల్లన రాయలసీమ జిల్లా వాసులకు ఒరిగేదేంటి!

### కడప, రాయలసీమ జిల్లాలకు నిధులు రాబట్టడంలో ఈ ప్రాంత కూటమి నేతలు విఫలం..

### కడప జిల్లా అభివృద్ధిని విస్మరిస్తే చరిత్ర హీనులుగా మారుతారు..

### సిపిఐ ఎంఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బందెల ఓబయ్య హెచ్చరిక..




బద్వేల్, మేజర్‌న్యూస్ : ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పర్యటన వలన ఒరిగిందేమీ లేదని కడప జిల్లాలతో పాటు రాయలసీమకు నిధులు రాబట్టడంలో ఈ ప్రాంత టిడిపి నేతలు వైఫల్యం చెందారని, కడప రాయలసీమ (జిల్లాల) అభివృద్ధిని విస్మరిస్తే చరిత్ర హీనులుగా మారతారని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఎంఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బందెల ఓబయ్య హెచ్చరిక చేశారు. మంగళవారం స్థానిక భగత్ సింగ్ నగర్‌లోని ఆ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పాటయి 17 నెలలైనా కడపకు ముచ్చటగా మూడోసారి వస్తున్నారని ఆయన రాక వల్ల కడపకు గాని రాయలసీమ జిల్లాలకు గాని ఒరిగిందేమిటని ప్రశ్నించారు. వచ్చిన ప్రతిసారి ఏదో ఒక హామీ ఇవ్వడం ఆ తర్వాత దాని గాలికి వదిలేయడం దీనికోసం కోట్లది రూపాయలు ఖర్చు పెట్టడం ఎందుకని ప్రశ్నించారు. కడపలో 8 నెలల క్రిందట మహానాడు జరిపి పూర్తి అవుతుందని ఈ మహానాడులో లక్షలాదిమంది ప్రజల సమక్షంలో ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు పది రోజులలో కడప ఉక్కు ఫ్యాక్టరీని ప్రారంభిస్తామని ఆరోజు చెప్పిన మాట ఏమైందని ప్రశ్నించారు. ఉక్కు పరిశ్రమ శిలా ఫలకాల పరిశ్రమగా మారిపోయిందని తప్ప దానివల్ల కడప ప్రజలకు రాయలసీమ ప్రజలకు ఎటువంటి లాభము చేకూర్చడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సంపాదన సృష్టిస్తామని వాగ్దానంచేసిఅధికార పీఠం చేడకిచ్చుకున్న తర్వాత బడుగు బలహీన వర్గాలు ఎస్సీలు, ఎస్టీలు వాళ్ల సంక్షేమ పథకాలను ఆపేసి సంపదను సృష్టిస్తారని ప్రశ్నించారు.అదేవిధంగా 17 ప్రభుత్వ మెడికల్ కళాశాలలో 10 మెడికల్ కళాశాలను ప్రైవేటు యాజమాన్యంతో నడుపుటకు పూనుకొని అందులో భాగంగా రాయలసీమలో ఉన్న నాలుగు మెడికల్ కాలేజీలను మొదటి దశలోనే ప్రైవేట్ పరం చేయడానికి చంద్రబాబు నాయుడు గారికి మనసు ఎలా వచ్చిందని వారు అన్నారు. విభజన చట్టంలోని హామీల ప్రకారం 2014లో ఆరోజు జరిగిన ఒప్పందం ప్రకారం రాయలసీమకు ప్రత్యేక ప్యాకేజీ కడప జిల్లా ఒక సమగ్రాభివృద్ధి కోసం ప్రత్యేక నిధులు కేటాయిస్తామని చెప్పి అమలు చేయకపోగా మరో రకంగా ఉన్నటువంటి ప్రభుత్వ రంగ సంస్థలను కూడా ప్రైవేట్ పరం చేయడానికి ఎలా మనసు వచ్చిందని ఆయన ప్రశ్నించారు. సంపదను సృష్టించడం అంటే ఇదేనా అని అన్నారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం రాయలసీమకు ప్రత్యేక నిధులు కేటాయించి ఆ తర్వాత రాయలసీమ సమగ్రాభివృద్ధికి తోడ్పాటున అందించాలని కోరారు. ఎస్సీ, ఎస్టీ ఈ రెండు కార్పొరేషన్ నిధుల ద్వారా ఆ కులాలకు రావలసిన లోన్లు ఆగిపోయాయని పేద బడుగు బలహీన వర్గాల వైద్యం కోసం ఆసుపత్రికి వెళితే అక్కడ ఆరోగ్యశ్రీ కనుమరుగైపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. పేదవారికి అందాల్సిన అన్ని సదుపాయాలను గాలికి వదిలేసి మీరు కడపకు వస్తున్నారని ఇందుకు మీరు సమాధానం చెప్పాలని చంద్రబాబు నాయుడు గారిని సూటిగా ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్టాండింగ్ కమిటీ మెంబర్ ఎస్.చంద్రశేఖర్ జిల్లా కమిటీ సభ్యులు కే .జకరయ్య, బి .అనిల్, ఏరియా కమిటీ సభ్యులు కే. బాబు, రామరాజు, విజయరావ్, జయరామరాజు, నారాయణ, చంద్రపాల్, మహబూబ్ బాషా, శివరాం , పాండు, ఓబులేష్ తదితరులు పాల్గొన్నారు.